http://www.agnidharanews.com

# అగ్నిధార

బుధవారం 13 ఆగస్టు 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-


Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## 'గణాంకాలతో సిద్ధంగా ఉండండి'

- ఎన్నికల సంఘానికి సుప్రీం సూచన
- బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే.
- బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది.
- అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలి

# అప్రమత్తంగా ఉండాలి

- తెలంగాణలో భారీ వర్షాలు.. అన్ని శాఖల ఉద్యోగులకు సెలవులు రద్దు: సీఎం రేవంత్
- "ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలి
- భారీ వర్షాలు పడే జిల్లాలకు సిబ్బందిని ముందుగానే పంపించాలి
- రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను ప్రత్యేకంగా నియమించాలి



**హైదరాబాద్**

తెలంగాణలో భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ఇన్‌ఛార్జ్ మంత్రులు, అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మూడు రోజుల పాటు అన్ని శాఖల ఉద్యోగులకు సెలవులు రద్దు చేయాలని సీఎం ఆదేశించారు. ఆకస్మిక వరదలు వస్తే ఎయిర్‌లిఫ్టింగ్‌కు హెలికాప్టర్లు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. "ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలి. భారీ వర్షాలు పడే జిల్లాలకు సిబ్బందిని ముందుగానే పంపించాలి. రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ - మిగతా3లో



## తెలంగాణ ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై దృష్టి

- దేశవ్యాప్తంగా 12,800 శత్రు ఆస్తులున్నాయి
- 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయి
- ఎనిమీ ప్రాపర్టీస్ వేలం ద్వారా సర్కార్‌కు రూ.107 కోట్ల ఆదాయం
- ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, శత్రు ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలి

**ఢిల్లీ**

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగం సీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్షక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల - మిగతా3లో



## అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగింపు

- వాణిజ్యం, పెట్టుబడులను పెంచడమే లక్ష్యంగా వాషింగ్టన్‌తో సంప్రదింపులు జరుపుతున్నాం
- భారత్ నుంచి ఎగుమతి అయ్యే కొన్ని వస్తువులపై అమెరికా ఆగస్టు 7 నుంచి 25 శాతం సుంకం విధించింది
- దీనివల్ల అమెరికాకు జరిగే మొత్తం భారత ఎగుమతుల్లో దాదాపు 55 శాతం విలువపై ప్రభావం పడుతుందని అంచనా

## ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు



- ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ
- దుష్టశక్తుల బారినుంచి తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని,
- కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉంది
- ఈసీ తీరుతో రాజ్యాంగానికి విఘాతమని, తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నాం

# బీసీ గర్జన సభ మరోసారి వాయిదా

- భారీ వర్ష సూచన నేపథ్యంలో కరీంనగర్ వేదికగా నిర్వహించ తలపెట్టిన ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటన
- భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా
- ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించింది




**హైదరాబాద్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కథన భేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో కరీంనగర్ వేదికగా నిర్వహించ తలపెట్టిన ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు - మిగతా3లో




## తెలంగాణ రహదారి అభివృద్ధికి నూతన శకం

- మంత్రి సీతక్క
- హామ్ ప్రాజెక్టును ఆవిష్కరించిన మంత్రులు
- రహదారి అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హామ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించాం
- రోడ్లు-భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ సంయుక్తంగా ఈ విధానాన్ని ముందుకు తీసుకెళ్తుంది

## ఆధార్ అప్‌డేట్ ఉంటేనే..


# ఫ్రీ జర్నీ!!

- "అమ్మా.. ఆధార్ కార్డ్ అప్‌డేట్ ఉండాలె. లేకుంటే పైసలిచ్చి టికెట్ తీసుకోండి.."
- తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్న మాట
- "ఇయ్యాల్టికి వదిలేస్తున్నాం.. రేపటికల్లా అప్‌డేట్ చేసుకోండ్రి..
- లేకుంటే మాత్రం ఊకోం." ఇది మరికొందరు కండకర్లు చెబుతున్న మాట.
- ఆధార్ కార్డులో ఆంధ్రప్రదేశ్ అని ఉండడమే అందుకు ప్రధాన అభ్యంతరం



**హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు ఆధార్ అప్‌డేట్ ఉంటేనే ఆ ప్రయాణం వర్తిస్తుందని పలువురు కండక్టర్లు తెగేసి చెబుతున్నారు. ఆధార్ కార్డులో ఆంధ్రప్రదేశ్ అని ఉండడమే అందుకు ప్రధాన అభ్యంతరంగా చెబుతున్నారు. మన దేశంలో ఆధార్ కార్డులు జారీ అయ్యాక ఇప్పటిదాకా ఎలాంటి అప్‌డేట్ చేసుకోని వాళ్లు కోట్లలోనే ఉన్నారు. అదే టైంలో.. కేవలం పేర్లు, డేట్ ఆఫ్ బర్త్ మాత్రమే మార్చేసుకున్నవాళ్లు ఉన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ఉమ్మడి జిల్లాల పేరుమీదే.. ఏపీ రాష్ట్రం అలాగే ఉండిపోతూ వచ్చింది. అయితే తెలంగాణలో ఫ్రీ జర్నీ అమలై ఏడాదిన్నర పైనే అవుతోంది. ఈ క్రమంలో ఆధార్ అప్‌డేట్ - మిగతా3లో




## సీబీఐకి వామనరావు హత్య కేసు

- లాయర్ గట్టు వామనరావు దంపతుల కేసును సిబిఐ కి బదిలీ చేస్తూ ఆదేశాలు
- తన కొడుకు, కోడళ్ళ హత్య కేసును సిబిఐకి బదిలీ చేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు గట్టు కిషన్ రావు.
- లాయర్ దంపతుల హత్య కేసును తిరిగి విచారణ జరపాలి
- పిటిషనర్ గట్టు కిషన్ రావుకు భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశం




## దేశంలో 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై

- "దేశంలోని దాదాపు అన్ని రైల్వే స్టేషన్లలో టెలికాం సంస్థలు 4జీ/5జీ సేవలను అందిస్తున్నాయి
- ప్రయాణికులు ఈ నెట్‌వర్క్‌లను డేటా కనెక్టివిటీ కోసం ఉపయోగించుకుంటున్నారు
- దీనికి అదనంగా, ప్రయాణికుల సౌకర్యార్థం 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై సౌకర్యాన్ని కూడా కల్పించాం"

## ఓవైపు యుద్ధ హెచ్చరికలు.. మరోవైపు నీటి కోసం అభ్యర్థనలు



- యుద్ధం గురించి ఆలోచించడం తప్ప మరో మార్గం లేదు
- పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌కు నిలిపివేసిన సింధూ జలాల సరఫరాను తిరిగి పునరుద్ధరించాలి
- ఈ ఒప్పందాన్ని నమ్మకంగా, న్యాయబద్ధంగా కొనసాగించాలని కోరుతున్నట్లు వెల్లడి

# 'గణాంకాలతో సిద్ధంగా ఉండండి'

**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారుబీ గతంలో నమోదైన మరణాల సంఖ్యబీ ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది. బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఇదిలా ఉండగా.. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. ఈ నెల 1న ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటించనున్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.



# సీబీఐకి వామనరావు హత్య కేసు


**న్యూఢిల్లీ :** గట్టు వామన రావు దంపతుల కేసు విచారణ జరిపిన సుప్రీంకోర్టులో కీలక తీర్పు వెలువరించింది. లాయర్ గట్టు వామనరావు దంపతుల కేసును సిబిఐ కి బదిలీ చేస్తూ ఆదేశాలు ఇచ్చింది సుప్రీంకోర్టు. తన కొడుకు, కోడళ్ళ హత్య కేసును సిబిఐకి బదిలీ చేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు గట్టు కిషన్ రావు. జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎస్ కే సింగ్ ల ధర్మాసనం కేసు విచారణ జరిపింది. గట్టు కిషన్ రావు తరఫున సీనియర్ అడ్వకేట్ మేనక గురుస్వామి, చంద్రకాంత్ లు వాదనలు వినిపించారు. లాయర్ దంపతుల హత్య కేసును తిరిగి విచారణ జరపాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. అదే సమయంలో పిటిషనర్ గట్టు కిషన్ రావుకు భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశించింది. ఫిబ్రవరి 17 ,2021లో వామన్ రావు దంపతులు నడిరోడ్డు పై హత్యకు గురయ్యారు. పెద్దపల్లి జిల్లాలో కారులో వెళ్తుండగా కొందరు దుండగులు గట్టు వామన్ రావు దంపతులను అడ్డగించి అంతా చూస్తుండగానే నడిరోడ్డుపై దారుణంగా హత్య చేశారు. ఈ కేసును సిబిఐ కి అప్పగించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. పెద్దపల్లి జిల్లా కలవచర్ల వద్ద హైకోర్టు న్యాయవాదులు వామనరావు, నాగమణిలను దుండగులు నాలుగేళ్ల కిందట దారుణహత్య కావడంతో ఆ సమయంలో దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ హత్యకు సంబంధించి పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. లాయర్ గట్టు వామనరావు దంపతులు తమ హత్యకు కొన్ని రోజుల ముందే తమకు ప్రాణహాని ఉందని హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ ద్వారా తెలియజేశారు. అప్పటినుంచి వారిపై బెదిరింపులు, ఒత్తిడి కొనసాగింది. శీలం రంగయ్య లాకప్ డెత్ కేసులో లాయర్ వామనరావు, నాగమణి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, ఆ కేసును వాపస్ తీసుకోవాలని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు వారిని బెదిరించారు. అంతేగాక, రామగుండం సీపీ సత్యనారాయణతో లాయర్ వామనరావు దంపతులకు వాగ్వాదం జరిగినట్లు సమాచారం. అదే సమయంలో అప్పటి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుపై వామనరావు పలు కేసులు వాదిస్తూ ఉండటం ఏకంగా దంపతుల హత్యకు ప్రధాన కారణమై ఉండొచ్చన్న ఆరోపణలు ఉన్నాయి. ఆపై వామనరావు మరణించేముందు చివరిక్షణంలో ఇచ్చిన వాంగ్మూలంలో, తనపై కుంట శ్రీను దాడి చేశాడని వెల్లడించారు. కుంట శ్రీను ఆ సమయంలో మంథని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ కేసులో ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారని రామగుండం సీపీ తెలిపారు. కానీ ఆ కేసులో నిందితులను సకాలంలో అరెస్ట్ త్వరితగతిన విచారణ జరపలేదని విమర్శలు వచ్చాయి. లాయర్ వామనరావు దంపతుల హత్యపై హైకోర్టు న్యాయవాదులు ఆ సమయంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సుపారీ హత్యేనని ఆరోపించారు, హైకోర్టు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో విచారణ జరిపించాలని సైతం బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ప్రాణహాని ఉందని తెలిపిన వ్యక్తిని ప్రభుత్వం ఎందుకు భద్రత కల్పించలేదని ప్రశ్నించింది





## వీధికుక్కలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..

# సీజేఐకి బాలీవుడ్ నటుడి రిక్వెస్ట్

**ఢిల్లీ** ఎన్‌సీఆర్ పరిధిలోని వీధికుక్కలను హెల్టర్ హెూమ్స్‌కు పంపాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. పలువురు బాలీవుడ్ ప్రముఖులు నిర్ణయంపై బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నారు. వీధికుక్కల అంశంపై ఆదేశాలను సవరించాలని కోరుతూ బాలీవుడ్ హీరో జాన్ అబ్రహం మంగళవారం సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌కి లేఖ రాశారు. అదే సమయంలో వరుణ్ ధావన్, జాన్వీ కపూర్ సైతం కోర్టు నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెటా డైరెక్టర్‌గా ఉన్న జాన్ అబ్రహం కుక్కలన్నీ వీధికుక్కలు కావని.. సమాజంలో భాగమని, వాటిని చాలామంద్రి ప్రేమిస్తారన్నారు. వాటిని చాలామంది, ముఖ్యంగా ఢిల్లీ వాసులు ప్రేమించే కమ్యూనిటీ కుక్కలుగా అంగీకరిస్తారని ఆశిస్తున్నట్లు లేఖలో జాన్ పేర్కొన్నారు. కోర్టు తాజా ఉత్తర్వులు.. జంతు జనన నియంత్రణ నియమాలు-2023, ఈ అంశంపై సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన నిర్ణయాలకు విరుద్ధంగా పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో వీధికుక్కలను తొలగించడం వల్ల సమస్య పరిష్కారం కాదని.. ఈ నిర్ణయాన్ని సమీక్షించి, సవరించాలని కోరారు. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్, నటుడు వరుణ్ ధావన్ సుప్రీం ఉత్తర్వులు అన్యాయంగా పేర్కొంటూ సోషల్ మీడియా వేదికగా అసంతృప్తిని వ్యక్తం చేశారు. జాన్వీ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీని షేర్ చేసింది. వీధికుక్కలు సమాజంలో భాగంగా పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం టీ స్టాల్ బయట బిస్కెట్ల కోసం వేచి ఉండే, రాత్రంతా దుకాణాలకు కాపలాగా ఉండే.. పిల్లలు పాఠశాల నుంచి వచ్చే సమయంలో తోకలు ఊపుతూ స్వాగతించే ఈ కుక్కలేనని పేర్కొన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం జైలు శిక్ష కాదని.. వీధికుక్కలను షెల్టర్‌లలో ఉంచడం ఆచరణాత్మక పరిష్కారం కాదని.. నైతికమైంది కాదని పేర్కొన్నారు. బదులుగా పెద్ద ఎత్తున స్టెరిలైజేషన్, టీకాలు వేయడం, క్యూనిటీ ఫీడింగ్ జోన్‌లు, అడాప్టింగ్ క్యాంపెన్ వంటి చర్యలు తీసుకోవాలని కోరింది. వరుణ్ ధావన్ ఇన్‌స్టా సోర్టీలో సుప్రీం నిర్ణయాన్ని వ్యతిరేకించాడు. వరుణ్ చాలా సంవత్సరాలు పలు జంతువులను పెంచుకుంటున్నాడు. గతంలోనూ జంతువుల హక్కుల కోసం గళం విప్పాడు. రవీనా టాండన్ సుప్రీం నిర్ణయంపై స్పందించింది. స్థానిక సంస్థలు టీకాలు వేయడం, స్టెరిలైజేషన్ క్యాంపెన్ సరిగ్గా చేసి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదని పేర్కొన్నారు. ప్రజల భద్రత, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై కుక్కల దాడుల ఘటనపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం వీధికుక్కలను షెల్టర్ హెూమ్స్‌కు తరలించాలని.. తరలింపును అడ్డుకునే సంస్థలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. ఈ కుక్కలకు స్టెరిలైజేషన్, టీకాలు వేయాలని కూడా కోర్టు ఆదేశించింది. కుక్క కాట్లు, రేబిస్ మరణాలు పెరిగిన నేపథ్యంలో సుప్రీంకోర్టు కేసును సుమోటోగా తీసుకొని విచారించిన కోర్టు.. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ పిల్లలు, శిశువుల భద్రత అత్యంత కీలకమైందని.. కొందరు తమను తాము జంతు ప్రేమికులుగా పిలుచుకున్నంత మాత్రాన వారి భద్రతను ప్రమాదంలో పడేయలేమన్నారు. ఈ వ్యాఖ్యలపై పలువురు జంతు ప్రేమికులు, సంస్థలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.






## అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగింపు

న్యూఢిల్లీ : అమెరికా కొన్ని భారతీయ ఉత్పత్తులపై కొత్తగా సుంకాలు విధించినప్పటికీ, ఆ దేశంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వాణిజ్యం, పెట్టుబడులను పెంచడమే లక్ష్యంగా వాషింగ్టన్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద మంగళవారం లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత్ నుంచి ఎగుమతి అయ్యే కొన్ని వస్తువులపై అమెరికా ఆగస్టు 7 నుంచి 25 శాతం సుంకం విధించిందని మంత్రి తెలిపారు. దీనివల్ల అమెరికాకు జరిగే మొత్తం భారత ఎగుమతుల్లో దాదాపు 55 శాతం విలువపై ప్రభావం పడుతుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా, మరికొన్ని భారతీయ వస్తువులపై ఈ నెల, అంటే ఆగస్టు 27 నుంచి అదనంగా మరో 25 శాతం సుంకాన్ని విధించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి కీలక రంగాల ఉత్పత్తులపై ఇప్పటివరకు ఎలాంటి అదనపు సుంకాలు విధించలేదని ఆయన స్పష్టం చేశారు. అమెరికా విధించిన సుంకాల వల్ల భారత ఎగుమతులపై, ముఖ్యంగా టెక్స్‌టైల్స్ రంగంపై పడే ప్రభావాన్ని అంచనా వేస్తున్నామని జితిన్ ప్రసాద తెలిపారు. ఉత్పత్తి నాణ్యత, డిమాండ్, ఒప్పందాలు వంటి అనేక అంశాలు ఈ ప్రభావాన్ని నిర్ధారిస్తాయని అన్నారు. ఈ విషయంపై ఎగుమతిదారులు, పారిశ్రామిక వర్గాలతో సహా అన్ని భాగస్వామ్య పక్షాలతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని ఆయన చెప్పారు. రైతులు, కార్మికులు, పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న తాజా సుంకాల నిర్ణయాలను భారత ప్రభుత్వం "అన్యాయమైనవి, అహేతుకమైనవి, సమర్థనీయం కానివి" అని అభివర్ణించింది. "భారతదేశంలోని 140 కోట్ల ప్రజల ఇంధన భద్రతను దృష్టిలో ఉంచుకుని, మార్కెట్ అంశాల ఆధారంగానే మా దిగుమతులు ఉంటాయి. ఈ విషయంలో మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. అనేక ఇతర దేశాలు కూడా తమ జాతీయ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటుంటే... కేవలం భారత్‌పైనే అమెరికా అదనపు సుంకాలు విధించడం అత్యంత దురదృష్టకరం" అని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు 2025 మార్చిలో ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు ఐదు విడతల చర్చలు జరగ్గా, చివరిసారిగా జూలై 14 నుంచి 18 వరకు వాషింగ్టన్‌లో సమావేశమయ్యారు.

## దేశంలో 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై

**న్యూఢిల్లీ :** రైల్వే ప్రయాణికు లకు భారతీయ రైల్వే శుభవార్త అందించింది. కేంద్ర ప్రభుత్వ 'డిజిటల్ ఇండియా' కార్యక్ర మాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో దేశవ్యాప్తం గా 6,115 రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సేవలను అందుబా టులోకి తెచ్చినట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నెల 8న రాజ్యసభలో అధికారికంగా వెల్లడించారు. రాజ్యసభ ఎంపీ స్వాతి మాలివాల్ అడిగిన ప్రశ్నకు మంత్రి అశ్విని వైష్ణవ్ లిఖితపూర్వకంగా సమాధానమి చ్చారు. "దేశంలోని దాదాపు అన్ని రైల్వే స్టేషన్లలో టెలికాం సంస్థలు 4జీ/5జీ సేవలను అందిస్తున్నాయి. ప్రయాణికులు ఈ నెట్‌వర్క్‌లను డేటా కనెక్టివిటీ కోసం ఉపయోగించుకుంటున్నారు. దీనికి అదనంగా, ప్రయాణికుల సౌకర్యార్థం 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై సౌకర్యాన్ని కూడా కల్పించాం" అని ఆయన తన ప్రకటనలో స్పష్టం చేశారు. రైల్‌టెల్ సంస్థ ఆధ్వర్యంలో 'రైల్‌వైర్' పేరుతో ఈ ఉచిత వైఫై సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వైఫై సేవలు అందుబాటులో ఉన్న ప్రధాన స్టేషన్ల జాబితాలో సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లు కూడా ఉన్నాయి. వీటితో పాటు న్యూఢిల్లీ, ముంబై సెంట్రల్, చెన్నై సెంట్రల్, హౌరా, బెంగళూరు (యశ్వంత్‌పుర్), అహ్మదాబాద్, భోపాల్, పుణె, భువనేశ్వర్, అమృత్‌సర్, ఎర్నాకుళం, ప్రయాగ్‌రాజ్ వంటి అనేక నగరాల్లోని స్టేషన్లలో కూడా ఈ సౌకర్యం కల్పించారు. ప్రయాణికులు తమ స్మార్ట్‌ఫోన్లలో వైఫై ఆప్షన్ ద్వారా 'రైల్‌వైర్' నెట్‌వర్క్‌ను ఎంచుకుని, తమ మొబైల్ నంబర్‌ను నమోదు చేయాలి. అనంతరం ఫోన్‌కు వచ్చే ఓటీపీ (ూఖ)ని ఎంటర్ చేయడం ద్వారా ఉచిత ఇంటర్నెట్‌ను ఉపయోగించుకోవచ్చు. ఈ సేవలతో ప్రయాణికులు స్టేషన్ ప్రాంగణంలో ఉన్నప్పుడు ఆన్‌లైన్ పనులు చేసుకోవడానికి, వీడియోలు చూడటానికి వీలు కలుగుతుంది.

## ఓవైపు యుద్ధ హెచ్చరికలు.. మరోవైపు నీటి కోసం అభ్యర్థనలు



**ఇస్లామాబాద్:** భారత్‌పై పాక్ ఉగ్రవాదులు దాడుల నేపథ్యంలో పాకిస్థాన్‌కు సింధూ జలాలను ఆపేస్తూ.. భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీనిపై ఓ వైపు పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మాజీ మంత్రి బిలావల్ భుట్టో బెదిరింపులకు పాల్పడుతుండగా.. మరోవైపు తమకు నీటిని విడుదల చేయాలని ఆ దేశ విదేశాంగ శాఖ భారత్‌ను వేడుకుంటోంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌కు నిలిపివేసిన సింధూ జలాల సరఫరాను తిరిగి పునరుద్ధరించాలని ఆ దేశ విదేశాంగ శాఖ తాజాగా న్యూదిల్లీని కోరింది. ఈ ఒప్పందాన్ని నమ్మకంగా, న్యాయబద్ధంగా కొనసాగించాలని కోరుతున్నట్లు తెలిపింది. మరోవైపు పాకిస్థాన్ సైన్యాధిపతి అసీం మునీర్ భారత్‌పై అణు హెచ్చరికలు చేస్తూ.. నోరు పారేసుకుంటున్నారు. 'భారత్ అనేది హైవేపై వస్తున్న ఒక మెర్సిడెస్ కారులాంటిది. కానీ.. పాకిస్థాన్ మాత్రం కంకరతో నిండిన ఓ డంప్ లారీలాంటిది. ఒకవేళ కారు వచ్చి లారీని ఢీకొంటే ఎవరికి నష్టం?" అని మునీర్ తన ప్రసంగంలో పేర్కొన్నట్లు జాతీయ మీడియాలో సోమవారం కథనాలు వచ్చాయి. ఆ దేశ విదేశాంగశాఖ మాజీ మంత్రి బిలావల్ భుట్టో సైతం భారత్‌పై పిరికిపంద ప్రేలాపనలు చేశారు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగితే.. యుద్ధం గురించి ఆలోచించడం తప్ప మరో మార్గం లేదని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారు. ఈ నేపథ్యంలో నీటిని విడుదల చేయాలని భారత్‌ను, పాక్ విదేశాంగ శాఖ అభ్యర్థించడం గమనార్హం. 1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును న్యూదిల్లీ నిలిపివేయడంతో దాయాది దేశానికి నీటి కష్టాలు తీవ్రమయ్యాయి. జలాశయాల్లో నీటిమట్టం దారుణంగా పడిపోయింది. ఇక వాటినుంచి నీటిని తీసుకోలేని స్థితి ఎదురవుతోంది. గతేడాదితో పోలిస్తే సింధు బేసిన్‌లో నీటి ప్రవాహం 15 శాతం తగ్గింది. వేసవిలో పంటలు ఎండి కష్టాల్లో పడిన రైతులకు ఖరీఫ్‌లో మరిన్ని కష్టాలు తప్పవని నిపుణులు చెబుతున్నారు. భారత్ నిర్ణయంతో 21 శాతం నీటి కొరత ఏర్పడుతుందని పాక్ అంచనా వేసింది. అయితే ఉగ్రవాదంపై పాక్ తీరు మారే వరకూ ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టంచేసింది.

## ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు

కేంద్ర ఎన్నికల సంఘం తనపని తాను సక్రమంగా చేయడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఒక మనిషి, ఒక ఓటు అనేది రాజ్యాంగానికి భూమిక అని రాహుల్‌గాంధీ అన్నారు. ఒకరికి ఒక ఓటు అనే అంశాన్ని ఈసీ తుంగలో తొక్కిందని విమర్శించారు. ఈసీ తీరుతో రాజ్యాంగానికి విఘాతమని, తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని చెప్పారు. ఒకరికి ఒక ఓటే ఉండేలా చూసే బాధ్యత ఎన్నికల సంఘానిదని, కానీ ఎన్నికల సంఘం తన బాధ్యతను సక్రమంగా నెరవేర్చడం లేదని ఆరోపించారు. దుష్టశక్తుల బారినుంచి తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని, ఇక ముందు కూడా రాజ్యాంగాన్ని కాపాడుతూనే ఉంటామని రాహుల్‌గాంధీ చెప్పారు.

# తెలంగాణ రహదారి అభివృద్ధికి నూతన శకం

హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నాక్ ఆడిటోరియంలో హామ్ ప్రాజెక్టు రహదారులపై కీలక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డా. ధనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. రోడ్లు-భవనాల కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణా రావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, రోడ్లు-భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్రీధర్, ఈఎన్సీలు, సీఈలు, ఇంజనీర్లు, బ్యాంకర్లు, కాంట్రాక్టర్లు, వర్క్ ఏజెన్సీలు పాల్గొన్నారు. మంత్రులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి హామ్ ప్రాజెక్టు విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖ ల్లో ఒక్కో శాఖలో 17 ప్యాకేజీల చొప్పున మొదటి విడతలో 13730 కిలోమీటర్ల మేర రహదారులను నిర్మించనున్నారు. ఈ ప్యాకేజీ కు సంబంధించిన సమగ్ర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు.హామ్ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, తెలంగాణలో రహదారి అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హామ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రోడ్లు-భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ సంయుక్తంగా ఈ విధానాన్ని ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. రహదారులు బాగుంటేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని, పరిశ్రమలు, పెట్టుబడులు ఆకర్షితమవుతాయని, అభివృద్ధి ఫలాలు ప్రజలకు సులభంగా చేరుతాయని ఆమె స్పష్టం చేశారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు ఆధునిక రహదారి సౌకర్యాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని




తెలిపారు. వేగంగా, నాణ్యమైన రహదారులు నిర్మించేందుకు హామ్ విధానాన్ని అవలంబిస్తున్నామని, పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తర్వాతే ఈ విధానానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు.హామ్ విధానంలో నిర్మించబోయే రహదారుల నిర్మాణ ఖర్చులో 40 శాతం ప్రభుత్వమే భరిస్తుందని, మిగిలిన మొత్తాన్ని కాంట్రాక్టర్లు సమీకరించుకోవాలని సీతక్క వివరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు ఎలాంటి అదనపు భారం లేకుండా తక్కువ సమయంలోనే వేల కిలోమీటర్ల రహదారులను నిర్మించబోతున్నామని తెలిపారు. నిర్మాణం పూర్తయిన తర్వాత 15 సంవత్సరాల పాటు నిర్వహణ బాధ్యత సైతం కాంట్రాక్టర్లే చేపడతారని వెల్లడించారు. హామ్ విధానంలో పనులు చేపట్టే ఏజెన్సీలు, బ్యాంకులు, కాంట్రాక్టర్లకు ప్రజా ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. రహదారి వ్యవస్థ బలోపేతానికి హామ్ విధానం ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ, ఈ రాష్ట్రంలో రాజధాని నుంచి చివరి గ్రామం వరకు ఆధునిక రహదారులు వేయడం లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.మారుమూల గూడెంలు, తండాలు, పల్లెలకు రహదారి వ్యవస్థను బలోపేతం చేసేందుకు హామ్ ప్రాజెక్టుతో శ్రీకారం చుట్టామని, దేశానికి ఆదర్శవంతమైన రహదారి వ్యవస్థను నిర్మించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రజా ప్రభుత్వ సంకల్పమని సీతక్క అన్నారు. ఈ సంకల్పాన్ని సాకారం చేసేందుకు అందరి సహకారం అవసరమని ఆమె ఆకాంక్షించారు.

# సమాధులపైనే చెత్త పడేస్తున్నారు...


**అదిలాబాద్ :** శ్మశాన వాటికలు, డంపు యార్డులుగా మారిన దృష్టాంతం ఎక్కడా కనిపించదు. స్మశాన వాటికలో ఎక్కడైనా సమాధులే ఉంటాయి. కానీ బెల్లంపల్లిలో మాత్రం శ్మశాన వాటికలో సమాధులతో పాటుగా చెత్త కుప్పలూ ఉండ డం రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో ఎరుగం. ఈ విచిత్ర పరిస్థితి బెల్లంపల్లి బల్దియాలో మాత్రమే తాండవిస్తోంది.మంచిర్యాల జిల్లా రెండవశ్రేణి గ్రేడ్ బెల్లంపల్లి మున్సిపాలిటీకి డంపుయార్డు కష్టాలు వీడటం లేదు. డంపుయార్డు సౌక ర్యం లేక ఎక్కడబడితే అక్కడ చెత్తను పడేస్తున్నారు. ఈ పని చేసేది ప్రజలు కాదు... అధికారుల ఆదేశం మేరకు సాక్షాత్తు మున్సిపల్ పారిశుద్ధ సిబ్బంది చేయడం గమ నార్హం. ఇలా పారిశుధ్య సిబ్బంది వ్యవహరించడానికి ప్రధాన కారణం డంపు యార్డు లేకపోవడమే.కాగా మున్సిపల్ అధికారుల్లో చిత్తశుద్ధి లోపించడమే ఇందుకు ప్రధాన కారణం అన్న విమర్శలు వారిపై ఉన్నాయి. పారిశ్రామిక ప్రాంతమైన బెల్లంపల్లి మున్సిపాలిటీలో డంపు యార్డు లేకపోవడం మరీ విడ్డూరంగా ఉందని పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో 34 వార్డులు ఉన్నాయి. కాగా వార్డుల రీత్యా మున్సిపాలిటీ గరిష్ట స్థాయిని సూచిస్తోంది.డంప్ యార్డుపై పురపాలక మండలకి ఏమాత్రం పట్టింపు కనిపించడం లేదన్న విమర్శలు సర్వత్రావ్యక్తం మవుతున్నాయి. పట్టణంలోని 34 వార్డుల్లోనూ సేకరించిన చెత్తను ఎక్కడ డంపు చేయాలో అర్థం కాని పరిస్థితిలో పారిశుద్ధ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. నిత్యం విధి నిర్వహణలో పారిశు ధ్య కార్మికులు చెత్తను ఎక్కడ వేయాలో అర్థం కాని ఆగమ్యగోచారంలో పనిచేస్తున్నారు.చేసేదేమిలేక ప్రతినిత్యం చెత్తను పట్టణ శివారులో డంపు చేసి కార్మికులు ఊపిరి పీల్చుకునే పరిస్థితిలో ఉన్నారు. సేకరించిన చెత్తను పడేయడానికి కార్మికులు అష్ట కష్టాలు పడుతున్నారు.డంపు యార్డు సౌలభ్యం కొరవడి చెత్తను శ్మశాన వాటికల్లో పడేస్తున్నారు. కుప్పలు తెప్పలుగా చెత్తకుప్పలతో శ్మశాన వాటికలు కనుమరుగవుతున్నాయి. సమాధుల మీదనే చెత్తను పడేస్తున్నారు. ఇంక్లైన్ బస్తీ, కన్నాలబస్తీ, మార్కెట్ యార్డ్ వెనుకాల శ్మశాన వాటికలను ఇప్పటికే చెత్తతో నింపేశారు.పట్టణంలో ఇప్పటి వరకు అన్ని స్మశాన వాటికలు చెత్త కుప్పలతో నిండిపోయాయి. ఇక మిగిలింది గోల్ బంగ్లా శ్మశాన వాటికను అధికారులు గుత్త పట్టారు. పట్టణంలో సేకరించిన యావత్తు చెత్తను ట్రాలీలతో ఈ శ్మశాన వాటికలోనే డంపింగ్ చేస్తున్నారు. చెత్త కుప్ప లు పేరుకొని వర్షానికి తడిసి తీవ్ర దుర్గంధాన్ని వెదజల్లుతున్నది. గురజాలకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే చెత్తను డంపు చేసిన




చెత్త కుప్పలు పేరుకుపోయి ఉన్నాయి.రహదారి గుండా ప్రజలు దుర్వాసనను తట్టుకోలేక ముక్కు మూసుకొని వెళ్లే పరిస్థితి నెలకొంది. అధికారుల అనాలోచితం డంప్ యార్డుకు పరిష్కారం దొరకక ప్రజలకు శాపంగా మారింది. శాశ్వత పరిష్కారం వైపు అధికారులు దృష్టి పెట్టడం లేదన్న విమర్శలు ఉన్నాయి. 1987 మున్సిపల్ ఆవిర్భా వం తదనంతరం డంప్ యార్డును బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల శివారులో ఏర్పాటు చేశారు.ఈ డంప్ యార్డులో చెత్తను కాల్చివేయడంతో తద్వారా వచ్చే పొగ సమీపం లో ఉన్న కన్నాల బస్తి, మధునన్న నగర్, ఇందిరమ్మ కాలనీ, కొత్త బస్టాండ్ ఏరియా ప్రజలను ఊపిరి సలపనివ్వలేదు. అనునిత్యం పొగ మేఘాలు కాలనీలను కమ్మేసి నరకాన్ని చూపించాయి. పిల్లలు, వృద్దులకి ప్రాణ సంకటంగా మారింది. డంపు యార్డును ఎత్తివేయాలని ప్రజలు ఆందోళనకు దిగారు. కన్నా ల బస్తి, మధునన్ననగర్, కొత్త బస్టాండ్ ప్రజ లు దినమొక గండంగా కాలం వెళ్లితీశారు. ప్రజలు అనారోగ్యానికి గురయ్యారు. ప్రజల ఒత్తిడి మేరకు డంపు యార్డును అధికారు లు ఎత్తివేయక తప్పలేదు. ఇక అప్పటినుంచి డంప్ యార్డ్ కు అనువైన స్థలం దొరకలేదనే వంకతో కాలయాపన అవుతూనే ఉంది.అధికారుల చిత్తశుద్ధిలేమి, నిర్లక్ష్యం వెరసి బెల్లంపల్లిలో డంపు యార్డుకి ముహూర్తం రావడం లేదు. డంపు యార్డు ఏర్పాటుపై చిత్తశుద్ధి కనపరచాలని ప్రజలు కోరుతున్నా రు. బెల్లంపల్లి శివారులో విశాలమైన ప్రభు త్వ స్థలాలు కోకోలుగా ఉన్నాయి. అధికారులకు డంపు యార్డుపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఇట్టే ఫలించక మానదు. ఇకనైనా అధికారులు జాప్యం చేయకుం డా ప్రజలకు ఇబ్బంది కలగకుండా అనువైన స్థలంలో డబ్బు యార్డు ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సమాధుల్లో చెత్త కుప్ప లు నింపివేసి చేతులు దులుపుకోవడం అటుంచితే తమ జ్ఞాపక చిహ్నాలను చెత్త కుప్పలతో నింపేసి అవమానించినట్టుగా స్థానిక ప్రజలు భావిస్తున్నారు.ఈ విషయా న్ని అధికారులు పరిగణంలోకి తీసుకోవాల్సింది ఉంది. ఇప్పటివరకు వారి మనో భా వాలను గాయపరచిన విషయాన్ని మున్సిపల్ అధికారులు తమను తాము పరిశీలించుకోవాలి. ప్రజల పట్ల వారి మనో భావాల ను గౌరవించడం అధికారుల ప్రధాన విధిలో ముఖ్యమైనదిగా పలువురు వారికి గుర్తు చేస్తున్నారు

# కొంప ముంచుతున్న డేటింగ్ యాప్స్

**హైదరాబాద్ :** ప్రస్తుతం డేటింగ్ యాప్‌లు ఎక్కువగా ఉంటున్నాయి. ఇందులో తెలియని వ్యక్తులతో డేటింగ్ చేస్తుంటారు. చివరకు ఇదే కొంపముంచుతుంది. తాజాగా ఇలాంటి ఘటనే హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎల్‌జీబీటీ డేటింగ్ యాప్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఓ 65 ఏళ్ల వ్యక్తి ఓ యువకుడితో మాట్లాడాడు. మొదట్లో చాటింగ్ చేసుకునే వారు. ఆ తర్వాత ఓ హోటల్‌లో ఇద్దరు కలిశారు. వీరిద్దరూ కలిసి నగ్నంగా ఉన్న సమయంలో మరో ఇద్దరు వ్యక్తులు వీరి ఫొటోలు తీసి బెదిరించారు. 65 ఏళ్ల వ్యక్తి నుంచి డబ్బులు వసూలు చేశారు. ఎన్ని సార్లు ఇచ్చినా మళ్లీ అడగడంతో ఆ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారుప్రస్తుతం హైదరాబాద్‌లో ఇలాంటి కేసులు పెరుగుతున్నాయి. ఇలాంటి డేటింగ్ యాప్‌లో కలిసి మోసం చేస్తున్నారు. ఎక్కువగా స్వలింగసంపర్కుల మధ్య ఇలాంటివి జరుగుతున్నాయి. సాధారణంగా ఈ ఎల్‌జీబీటీ యాప్స్‌లో లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్‌జెండర్స్ ఉంటారు. ఇందులో ఎవరైతే ధనికులు ఉంటారో వారినే టార్గెట్ చేసి మోసం చేస్తున్నారు. వీరికి ఈ యాప్స్ ద్వారా దగ్గర అయ్యి ముగ్గులోకి దించుతున్నారు. ఆ తర్వాత వారిని హోటల్స్, ఫామ్ హౌస్‌లకు పిలిచి మత్తులోకి దించి నగ్న ఫొటోలు తీస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌కి చెందిన మరో డాక్టర్‌కు కూడా ఇలానే జరిగింది. ఒక యాప్‌లో పరిచయమైన వ్యక్తితో చాటింగ్ చేశాడు. ఆ తర్వాత ఆ వ్యక్తి పిలవగానే ఒక ఫామ్‌హౌస్‌కు వెళ్లాడు. అక్కడ ఇద్దరూ మద్యం తాగారు.మద్యం మత్తులో ఉన్నప్పుడు, ఆ వ్యక్తి డాక్టర్ నగ్న ఫొటోలు తీశాడు. ఈ విషయం తెలియని డాక్టర్ అక్కడి నుంచి తిరిగి వచ్చాడు. కానీ కొన్ని రోజుల తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు డాక్టర్ నగ్న ఫోటోలను వాట్సాప్‌లో పంపి, బ్లాక్‌మెయిల్ చేయడం




మొదలుపెట్టారు. భయపడిన డాక్టర్ మోసగాళ్లు అడిగిన డబ్బులు ఇచ్చారు. ఇలాంటి కేసులు ఎక్కువగా రావడంతో పోలీసులు వీరిపై నిఘా పెట్టారు. డేటింగ్స్, ట్రాన్స్ వారిని గుర్తిస్తున్నారు. మోసం చేసేవారు ముందుగా ఎల్‌జీబీటీ యాప్స్‌లో సభ్యత్వం తీసుకుంటారు. ఆ తర్వాత పలుకుబడి, డబ్బులు ఉన్న వారిని టార్గెట్ చేస్తారు. వారితో ప్రేమగా మాట్లాడి, స్నేహం చేసి మెల్లిగా తమ ఉచ్చులోకి లాగుతారు. ఇలాంటి మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. ప్రస్తుతం సోషల్ మీడియా ఎక్కువ కావడంతో ఇలాంటి ఘటనలు జరగుతున్నాయి. తెలియని వ్యక్తులను కలిసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మత్తులోకి ఎక్కించి ఆ తర్వాత చీట్ చేస్తున్నారని తెలిపారు.

## ఆధార్ అప్‌డేట్ ఉంటేనే.. ఫ్రీ జర్నీ!!

-మొదటిపేజీ తరువాయి

చేసుకోకపోవడంపై కొందరు కండక్టర్లు మహిళా ప్రయాణికులపై అసహనం? వ్యక్తం చేస్తుండడం గమనార్హం. అయితే ఆధార్ అప్‌డేట్ వ్యవహారం అనుకున్నంత ఈజీగా సాగడం లేదు. ఈ తరుణంలో ఫ్రీ టికెట్ జర్నీకి ఇబ్బందులు తప్పవా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అదే సమయంలో.. ఆధార్ అప్‌డేట్ ఉంటేనే టికెట్ అనే దానికి అధికారిక ఉత్తర్వులు ఏమైనా జారీ అయ్యాయా?.. పోనీ ఉద్యోగులకు ఏమైనా ఆదేశాలిచ్చారా? అనేదానిపై తెలంగాణ ఆర్టీసీ స్పందించాల్సి ఉంది.

**సిగ్నల్ లేదు.. పైసలియ్యండి!**

తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో క్యాష్‌లెస్ పేమెంట్‌లో భాగంగా.. ఆన్‌లైన్ పేమెంట్లను క్యూఆర్ కోడ్‌తో ప్రోత్సహిస్తోంది తెలంగాణ ఆర్టీసీ. అయితే కొందరు కండక్టర్లు ఈ విషయంలో తీవ్ర అసహనం ప్రదర్శిస్తున్నారు. ప్రయాణికులు అధికంగా ఉండడమో లేదంటే ఇతర కారణాలో తెలియదుగానీ.. సిగ్నల్ లేదని, టికెట్ మిషన్ పని చేయడం లేదని.. ఏదో ఒక కారణం చెబుతూ టికెట్‌కు క్యాష్ చెల్లించాలని కోరుతున్నారు. మరీ ముఖ్యంగా హైదరాబాద్ సిటీ బస్సుల్లో ప్రయాణికులు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

అధికారులను ప్రత్యేకంగా నియమించాలి. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలి. వరదలపై ఫిర్యాదు కోసం టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి. హైదరాబాద్‌లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా ఉండాలి. విద్యా సంస్థలకు సెలవులపై తగు చర్యలు తీసుకోవాలి. ఐటీ ఉద్యోగులు ఇంటి నుంచి పనిచేసేలా అప్రమత్తం చేయాలి. వీలైనంత వరకు ప్రజలు రహదారులపైకి రాకుండా చూడాలి. ప్రాణ, ఆస్తి, పశుసంపద నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి"అని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## తెలంగాణ ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై దృష్టి

-మొదటిపేజీ తరువాయి

పెన్షన్లు, శత్రు ఆస్తుల ఆర్థికీకరణ, శరణార్థుల పునరావాసలపై అధికారులు కేంద్ర మంత్రికి సమగ్ర నివేదిక అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరించాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు.
దేశవ్యాప్తంగా 12,800 శత్రు ఆస్తులున్నాయని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఎనిమీ ప్రాపర్టీస్ వేలం ద్వారా సర్కార్‌కు రూ.107 కోట్ల ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను బండి సంజయ్ అభినందించారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, శత్రు ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న శత్రు ఆస్తుల(ఎనిమీ ప్రాపర్టీస్) సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

## బీసీ గర్జన సభను మరోసారి వాయిదా

-మొదటిపేజీ తరువాయి

ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ఈ ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కథన భేరి సభను వాయిదా వేసినట్లు తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ కథనభేరి సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు. అసలు అయితే ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్ వేదికగా ఈ కథన భేరీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తొలుత నిర్ణయించింది. కానీ ఎందుకో.. ఈ సభను ఆగస్ట్ 14వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ భారీ వర్షాల నేపథ్యంలో ఈ సభను మరోసారి వాయిదా వేశారు. ఈ సభ ఏర్పాటుపై వాయిదాల పర్వం కొనసాగడానికి వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనే ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతోంది.

## రాజగోపాలరెడ్డి పదవికి అడ్డుకుంటున్నెదవరు..

**నల్గొండ :** కాంగ్రెస్ అధిష్ఠానం నాకిచ్చిన మంత్రిపదవి హామీని అమలుచేయకుండా రాష్ట్ర ముఖ్యనేతలు అడ్డుకుంటూ, అవమానిస్తున్నారు. వాస్తవాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా ద్వారా ప్రజలకు వివరించినందుకు ధన్యవాదాలు' అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని.. ప్రజలకిచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ అమలు చేయాలని కోరారు.అవినీతిరహిత పాలన అందించాలం టూ సోమవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన మాట నిజమేనని డిప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క ఓ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్న అం శంపై రాజగోపాల్‌రెడ్డి స్పందించారు. తనకు మంత్రి పదవి రాకుండా కొందరు నేతలు అడ్డుకుంటున్నారనే వాస్తవాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బయటపెట్టారని తెలిపారు.తెలంగాణ సమాజ ఆకాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని తాను ఆశిస్తున్నట్టు రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. గత కొన్నిరోజులుగా రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవి అంశం తెలంగాణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన పలుమార్లు విమర్శలు కూడా చేశారు.

**పార్టీ వేటు తప్పదా**

మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి బిగ్ షాక్ తగిలింది. సీఎం రేవంత్‌రెడ్డిని పదేపదే టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్న రాజగోపాల్ రెడ్డిని పార్టీలో నుంచి పంపేందుకు రంగం సిద్ధం అయినట్లుగా తెలుస్తోంది. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అంశాలతో పాటుగా ప్రధానంగా రాజగోపాల్ వ్యవహారంపై సీఎం చర్చించినట్లుగా తెలుస్తోంది. రాజగోపాల్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకునే ప్లాన్‌లో అధిష్టానం ఉన్నట్లు సమాచారం.అటు సీఎం రేవంత్‌రెడ్డిపై కోమటిరెడ్డి బహిరంగంగా చేసిన విమర్శలపై పార్టీ హైకమాండ్‌కు కూడా నివేదికలు వెళ్లాయి. ఏఐసీసీ కూడా ఈ విషయంపై ఆరా తీసినట్లు తెలుస్తోంది.పార్టీ అంతర్గత వ్యవహారాలను బహిరంగంగా చర్చించడం సరికాదని క్రమశిక్షణ కమిటీ భావిస్తోంది. పార్టీకి నష్టం జరగకుండా ఈ అంశాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవాలని అధిష్టానం చూస్తున్నట్లు సమాచారం. అయితే రాజగోపాల్ రెడ్డిపై క్రమశిక్షణ కమిటి వేటు వేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక తనకు మంత్రి పదవి రాకపోవడంపై రాజగోపాల్ రెడ్డి అసంతృప్తిగా ఉన్నారని, అందుకే సొంత పార్టీ నేతలపై విమర్శలు చేస్తున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హైదరాబాద్ వచ్చినప్పుడు రాజగోపాల్ రెడ్డి ఆయనతో భేటీ అయ్యారు. ఈ భేటీ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఇప్పటికే ఎంపీ మల్లు రవి కూడా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో చేరేటప్పుడు తనకు మంత్రి పదవి ఇస్తామని పార్టీ నాయకత్వం హామీ ఇచ్చిందని, అయితే ఆ హామీని రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకుంటున్నారని రాజగోపాల్‌రెడ్డి ఆరోపిస్తున్నారు. ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా హైకమాండ్ రాజగోపాల్ రెడ్డికి పదవిపై హామీ ఇచ్చిన మాట వాస్తవేమేనని కానీ అది కేబినెట్ కూర్పులో కుదరలేదన్నారు. దీనిపై రాజగోపాల్ రెడ్డి డిప్యూటీ సీఎంకు ధన్యవాదాలు తెలుపుతూ ట్వీట్ చేశారు.సీఎం రేవంత్‌రెడ్డి పదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని చేసిన వ్యాఖ్యలను రాజగోపాల్ రెడ్డి బహిరంగంగా ఖండించారు. ముఖ్యమంత్రి ఎవరు అనేది పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందని, ఇలాంటి వ్యాఖ్యలు పార్టీ విధానాలకు విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరి ఖనిలో ఎన్ సి సి ప్రవేశ ప్రక్రియ




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** మంగళవారం రోజున ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గోదావరిఖని లో ఎన్ సి సి సంవత్సరంలో ప్రవేశ ప్రక్రియ చేపట్టడం జరిగింది. ఈ ఎంపికల కొరకు 9 తెలం గాణ బెటాలియన్ కరీంనగర్ నుండి సుబేదార్ రమేష్ తాప, ఎన్ సి సి ఇన్స్ట్రక్టర్ అజ్మద్ అలీ హాజరైనారు.మొత్తం 30 సీట్ల గాను 65 మంది విద్యార్థులు పోటీ పడగా 20 మంది బాలురు 11 మంది బాలికలు ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా,వైస్ ప్రిన్సిపాల్ సాంబశివరావు, కళాశాల ఎన్ సి సి అధికారి లెఫ్టినెంట్ బి తిరుపతి,అధ్యాపకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల్లో భాగంగా మహనీయుల విగ్రహాలకు పాలాభిషేకం



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** గోదావరిఖని8వకాలనీ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల్లో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల పరిశుభ్రత లో భాగంగా స్థానిక 8వకాలనీ లోని మహాత్మా గాంధీ విగ్రహాన్ని శుభ్రపరిచి పాలాభిషేకం చేసి విగ్రహానికి పూలమాలవేసినివాళులర్పించారు.ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్ ఆధ్వర్యంలో జరగగా బీజేపీ సీనియర్ నాయకులు మూకిరి రాజు,ఆకులకుమార్ గౌడ్, మారెపల్లి శ్రీనివాస్,లింగం నాయక్,జంజర్ల శ్రీనివాస్, పాషా,ఐలవేని అనిల్ కుమార్,దూడపాకకుమార్,అంకం కుమార్,పసుపుల సురేష్ మండ సాయి ప్రణీత్ లు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నా

- గట్టు వామన్ రావు కేసులో అసలు దోషులకు శిక్ష పడాలి
- సీబీఐ విచారణలో అప్పటి ప్రభుత్వ పెద్దల పాత్ర బయటపడాలి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు




**అగ్నిధార న్యూస్ మంథని :** గట్టు వామన్ రావు దంపతుల హత్య కేసు విచారణను సీబీఐకి అప్పగించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వాగతించారు. ఇది న్యాయ వ్యవస్థపై ప్రతి ఒక్కరికీ నమ్మకం కలిగించిందని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కేసులో అసలు దోషులు, వారికి సహకరించిన అప్పటి ప్రభుత్వ పెద్దలకు శిక్ష పడితేనే ఆ కుటుంబానికి న్యాయం జరుగుతుందన్నారు.మంథనిలో నడిరోడ్డుపై అడ్వకేట్ వామన్ రావు దంపతులు హత్యకు గురైతే అప్పటీ బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని విమర్శించారు.నిష్పక్షపాతంగా విచారణ చేయకుండా అసలు దోషులను కాపాడిందన్నారు. కుమారుడు, కోడలిని కోల్పోయిన ఆ వృద్ధ తల్లిదండ్రులకు న్యాయం చేయాల్సిన అప్పటి ప్రభుత్వ పెద్దలు విచారణను తప్పుదోవ పట్టించి అసలు హంతకులను కాపాడారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని ప్రజా సంఘాలు, కాంగ్రెస్ పార్టీ కోరినా పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన న్యాయ వ్యవస్థపై తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు.చివరకూ న్యాయమే గెలుస్తుందన్నారు.

# దరఖాస్తులకు చివరి రోజు

### అర్హులైన ప్రతి రైతు దరఖాస్తు చేసుకోవాలి.

### పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి అలివేణి.

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :** పెద్దపల్లి మండలంలో కొత్త పట్టా పాస్ బుక్ పొందిన రైతులు ( నేటికీ ) బుధవారం నాటికి తప్పనిసరిగా రైతు బీమా దరఖాస్తులు సమర్పించుకోవాలని పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి అలివేణి మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. జూన్ 5వ తేదీ 2025 వరకు పట్టా పాస్ బుక్కు పొందిన రైతులు ఇప్పటివరకు రైతు బీమాకు దరఖాస్తు చేసుకొని వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని అన్నారు. కొత్త పట్టాదారులు తమ ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, బ్యాంకు ఖాతా వివరాలు అవసరమైన పత్రాలతో దరఖాస్తులు సమర్పించాలి అన్నారు. రైతు బీమా పథకం కింద రైతులకి అనుకొని మరణం లేదా ప్రమాదం జరిగిన సందర్భంలో వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది కాబట్టి అర్హులైన ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. చివరి తేదీ తర్వాత దరఖాస్తులు స్వీకరించబడవని స్పష్టం చేశారు. రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న తమ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ






- వెండి, కాంస్య పతకాలు సాధించిన విద్యార్థులు
- జపాన్ షెటోరియో షి కోకాయ్ కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య

**అగ్నిధార న్యూస్ మంథని :** న్యూఢిల్లీలోని తాల్కటోర ఇండోర్ స్టేడియంలో ఈనెల 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్వహించిన 19వ ఆల్ ఇండియా ఇండిపెండెన్స్ కప్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో ఉచిత కరాటే శిక్షణ ద్వారా పెద్దపల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన జపాన్ షెటోరియో షికొకై కరాటే విద్యార్థిని విద్యార్థులు అండర్ 17, అండర్ 14 కథ, కుమితే విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచి వెండి, కాంస్య పథకాలు సాధించారు.మంథని పట్టణానికి చెందిన విద్యార్థులు అండర్ 17 కుమితే విభాగంలో ఎండీ. తహసిన్ తైభ వెండి పతకం, ఇదే క్రమంలో కథ విభాగంలో కాంస్య పథకం, అండర్ 14 కుమితే విభాగంలో పోగుల శివ సాకేత్ కాంస్య పథకం, బండారి మణికంఠ కథ విభాగంలో కాంస్య పథకం, మారేడుకొండ రిషి కథ విభాగంలో కాంస్య పథకం సాధించినట్లు శిక్షకులు కావేటి సమ్మయ్య పేర్కొన్నారు.

**ఈ సందర్భంగా శిక్షకులు కావేటి సమ్మయ్య మాట్లాడుతూ....**

గత 25 ఏళ్ల నుండి మంథని పట్టణంలో ఉచిత కరాటే శిక్షణ ఇస్తూ, అంతర్జాతీయ, జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభకు మెరుగులు దిద్దుతున్నట్లు తెలిపారు. మలేషియాలో బంగారు, వెండి పథకం, హర్యానాలో బంగారు పతకం, మధ్యప్రదేశ్ లో బంగారు పతకం, గోవాలో బంగారు పతకం, అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మంథని విద్యార్థులు సాధించడానికి ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఉచిత కరాటే శిక్షణ ఇవ్వడమే కాకుండా, పేద విద్యార్థులకు పోటీలకు వెళ్లేటప్పుడు అయ్యే ఖర్చును కూడా తానే భరిస్తున్నట్లు సమ్మయ్య పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రోత్సహించి, దాతలు సహకరిస్తే, ఇంకా ఎంతో మంది విద్యార్థులను తయారు చేస్తానని సమ్మయ్య ధీమా వ్యక్తం చేశారు.ఈ పథకాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను షిటోరియు షికొకై ఇండియా అధ్యక్షులు, కరాటే ఇండియా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఢిల్లీ భరత్ శర్మ, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ శిఖోకాయి రిప్రెజెంటివ్ పాలకుర్తి పాపయ్య, తెలంగాణ కార్య నిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, మల్యాల రామస్వామి, ఇన్స్ట్రక్టర్స్ నాగలి రాకేష్, జడగల శివాని, కాబట్టి శివ గణేష్, మెట్టు హాసిని, కే శ్వేత, నందన, టి హర్షిని, పి హర్షవర్ధన్ లు అభినందించారు.ఉచిత కరాటే శిక్షణ కోసం ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు మంథని పట్టణంలోని ఓపెన్ జిమ్ దగ్గర లేదా సమ్మయ్య నివాసం దగ్గర ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు లేదా సాయంత్రం 5 గంటలకు, లేదా 98485 03412 నంబర్ ను సంప్రదించాలని కావేటి సమ్మయ్య కోరారు.

## మంథని మండల టి ఎల్ ఎం మేళా




**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండల ప్రాథమిక స్థాయిలో భోధించే ఉపాధ్యాయులచే ఏర్పాటు చేసిన టి ఎల్ ఎం మేళా ను మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంబించారు. ఈ సందర్భంగా మంథని మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు తాము తయారు చేసిన భోదనాభ్యసన ఉపకారణాలను ప్రదర్శించారు.తదుపరి జరిగిన కార్యక్రమంలో అతిథులు గా విచ్చేసిన వారు మాట్లాడుతూ... మంథని మండలంలో ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనాభ్యాసన పరికరాల మేళా ప్రదర్శన చాలా బాగుందని, మండల విద్యాశాఖ చాలా కృషి చేస్తూ మండలంలో ఉత్తమ విద్యార్థులను తయారు చేస్తుందని అన్నారు. కార్యక్రమానికి పరిశీలగులుగా విచ్చేసినటువంటి అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం షేక్ మాట్లాడుతూ... టిఎల్ఎం తయారీ ని చూస్తే ఇక్కడ ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దే క్రమంలో ఎంతగా కృషి చేస్తున్నారు తెలిసిపోతున్నదని కొనియాడారు.ఈ సందర్భంగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సభ్యులు శశిభూషణ్ కాచే ,ఆర్టిఓ సభ్యులు మంథని సురేష్, మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన పాఠశాలలకు బహుమతి ప్రధానం నిర్వహించారు. బెస్తపల్లి, ఎరుకల గూడెం, చిన్న ఓదాల, భీమ్రావుపేట్, ఖాన్ సాయి పేట, మఠం వీధి, అక్కేపల్లి, బాలికల ప్రాథమిక పాఠశాల జేబీఎస్, ఉప్పట్ల ప్రాథమిక పాఠశాలలకు కార్యక్రమం విజేతలుగా బహుమతులు లభించాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు జె సురేష్ కుమార్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోసం శ్రీనివాస్, డిఆర్పి ప్రవీణ్, మండల రిసోర్స్ పర్సన్లు ఎర్రం రమేష్, ఈర్ల రమేష్,కోట లక్ష్మణ్, మద్ది రాము, నారమల్ల లక్ష్మణ్, సునీత, బిగ్ చంద్ర శేఖర్, లోకే రాజ్ పవన్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు రైతు బీమా దరఖాస్తులకు చివరి రోజు

- 5 జూన్ 2025 వరకు కొత్త పట్టా పాస్ బుక్కు పొందిన రైతులు అర్హులు
- ఏడిఏ ఎన్. అంజని



**అగ్నిధార న్యూస్ మంథని :** కొత్త పట్టాదారు రైతులు ఈనెల 13వ తేదీలోపు తప్పనిసరిగా రైతు బీమా దరఖాస్తులు సమర్పించుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్.అంజని ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 5వ తేదీ 2025 వరకు పట్టా పాస్ బుక్కు పొందిన రైతులు ఇప్పటివరకు రైతు బీమా చేసుకొని వారు ఈసారి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు.మండల ఏవో వివరాల ప్రకారం 1966 ఆగస్టు 14 నుండి 2007 ఆగస్టు 14 మధ్యలో పుట్టిన వారు మాత్రమే ఈ పథకానికి అర్హులు. ఈ వయో పరిమితి లోపల ఉండే అర్హులైన కొత్త పట్టాదారులు తమ ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, బ్యాంకు ఖాతా వివరాలు అవసరమైన పత్రాలతో నిర్ణీత తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలి. రైతు బీమా పథకం కింద రైతులకి అనుకొని మరణం లేదా ప్రమాదం జరిగిన సందర్భంలో వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది కాబట్టి అర్హులైన ప్రతి రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చివరి తేదీ తర్వాత దరఖాస్తులు స్వీకరించబడవని స్పష్టం చేశారు. అలాగే ఎటువంటి సందేహాలు ఉన్న రైతులు తమ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులను మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు ప్రతి అర్హులైన రైతు ఈ పథకం లబ్ధిని పొందేలా చూడడం మనందరి బాధ్యత అని ఏడిఏ అంజని అన్నారు.

# రోడ్డుపై బాధ్యతగా.. వాహనాలు నడపాలి

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఆగస్టు 12,**బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ మంచిర్యాల జిల్లా,గత సంవత్సరం కంటే ఈ ఏడాది రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడమే ప్రధాన లక్ష్యమని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ స్పష్టం చేశారు.రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించడం ద్వారానే ఇది సాధ్యమని ఆయన డ్రైవర్లకు సూచించారు.రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా డి ఐ జి (ఐపీఎస్),మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ ల ఆదేశాల మేరకు మందమర్రి టోల్ ప్లాజా సమీపంలో..జరిగిన డ్రైవర్ల అవగాహన సదస్సులో ఆయన అన్నారు.మందమర్రి సర్కిల్ పరిధిలోని మందమర్రి, రామకృష్ణాపూర్, కాసిపేట,దేవాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పనిచేస్తున్న ఆటో,స్కూల్ బస్సు,ట్రాక్టర్, లారీ డ్రైవర్ల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ,ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా కొన్ని ముఖ్యమైన నిబంధనలను పాటించాలని సూచించారు.డ్రైవింగ్ చేసేటప్పుడు వాహనం మంచి స్థితిలో ఉందో లేదో చూసుకోవాలి,అలాగే ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి. ముఖ్యంగా బైక్ నడిపేవారు హెల్మెట్ను, కారు నడిపేవారు సీట్ బెల్ట్ను తప్పనిసరిగా ధరించాలి.మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదు, అతివేగంగా వెళ్ళకూడదు డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడటం లేదా వాడటం మానుకోవాలని ఆయన గట్టిగా హెచ్చరించారు.పోలీస్ శాఖ రోడ్డు భద్రత కోసం తీసుకుంటున్న కఠిన చర్యలను ఏసీపీ వివరించారు.డ్రైవర్లు సహకరించినప్పుడే ప్రమాదాల సంఖ్యను పూర్తిగా తగ్గించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ కే.శశిధర్ రెడ్డి, సర్కిల్ ఎస్సైలు,జాతీయ రహదారి అధికారులు,పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.



## సింగరేణిలో లాభాల వాటా సాధకుడు కేల్ మహేంద్ర గారు.



**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ ఆగష్టు 12** సింగరేణిలో లాభాల్లో వాటా హక్కు సాధించిన మహానేత అమరజీవి కామ్రేడ్ కే.ఎల్. మహేంద్ర అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జీడీక్ 11 వ ఇంక్లైన్ నాయకులు పేర్కొన్నారు మంగళవారం ఆర్ జీవన్ జీడీకే 11 ఇంక్లైన్ లో గని పైన కామ్రేడ్ కే.ఎల్. మహేంద్ర 18వ వర్ధంతి కార్యక్రమాన్ని అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కామ్రేడ్ గొడిశల నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి సీనియర్ నాయకులు యాకయ్య, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ యాస శ్రీనివాస్ పాల్గొని కేఎల్ మహేంద్ర చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి అయిన మాట్లాడుతూ ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమ్మెల వలన సింగరేణి నష్టాలు వస్తాయి అని కనుక సమ్మె చేస్తే బొగ్గు గనులు మూసి వేస్తామని చెబితే ఆనాడు కేఎల్ మహేంద్ర సమస్త లాభాలు వస్తే లాభాలలో 10 శాతం వాటా కార్మికులకు ఇస్తామని ఒప్పందం చేసుకొని దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థల్లో లేని లాభాల వాటా అక్కు సాధించిన మహనీయుడు. ఈయన చివరి వరకు 2007 ఆగస్టు 12న తుది శ్వాస వదిలారు నేడు సింగరేణిలో పని చేస్తున్న కార్మికులు అనుభవిస్తున్న లాభాల వాటా కేల్ మహేంద్రా కృషి ఫలితమే అని గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ కమిటీ నాయకులు చెప్పాలా భాస్కర్, పొన్నం రంజిత్, గడ్డం బాలకృష్ణ, కత్తుల మల్లేష్, కళ్యాణ రియాజ్, సాయి కృష్ణారెడ్డి, పెరుగు రాజేష్, మందల కిరణ్, సురేష్, వెంకటేష్, క్రాంతి, రఘు, వీరితోపాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## అన్ని పాఠ్యాంశాల కన్నా గణిత సాధన సులభం

ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నేడు విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వాసుదేవ రావు ఆధ్వర్యంలో గణిత సాధన సులభ మేళకువలు అనే అంశంపై పాఠశాల విద్యార్థులకు సెమినార్ నిర్వహించి గణితానికి సంబంధించిన అనేక విషయాలను వివరించారు అనంతరం ప్రతి విద్యార్థికి గణితం వర్క్ బుక్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ మాట్లాడుతూ నిత్యజీవితంలో గణితము ప్రతి వ్యక్తికి ఎంతో అవసరమని గణితం లేనిదే మానవ జీవితం లేదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసులు,ఆనంద్ కుమార్ రెడ్డి, శ్యామల దేవి, జైపాల్, నరసింహ, గోపాల్, నారాయణ గౌడ్, పాండు, మన్సూర్, ప్రభావతి, దాసు రాజశ్రీ, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

## రామగుండం భవిష్యత్ తరాలకు ఒక రోల్ మోడల్



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** భవిష్యత్ తరాలకు రామగుండం నగరం బంగారు బాట అవుతుందని స్థానిక శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ 10.00 లక్షల అంచనా వ్యయంతో సప్తగిరి కాలనీలో రూ 12.00 లక్షల అంచనా వ్యయంతో ఖాజీపల్లి లో నిర్మాణం చేపట్టనున్న సి సి రోడ్డు, యు జి డి నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె, అరుణ శ్రీ తో కలిసి మంగళ వారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... రామగుండం నగరంలో గణనీయమైన మార్పు కనిపిస్తుందని, నగరంలో అన్ని కాలనీలలో రోడ్లు డ్రై నేజీలు మంచినీరు వీధి దీపాలు సౌకర్యం అందుబాటులోకి తీసుకువస్తున్నామని, అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు . గతంలో సప్తగిరి కాలనీ వరద మయమైనప్పుడు ఇచ్చిన హామీ మేరకు గెలిచిన వెంటనే వరద నీటి కాలువ తో పాటు రోడ్డుసౌకర్యంఅందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు . సప్తగిరి కాలనీకి కి ఇక వరద ముప్పు ఉండదని అన్నారు. భూములు తీసుకున్న ఎన్ టి పి సి సంస్థ తో పాటు గత పాలకుల నిర్లక్ష్యానికి గురయిన ఖాజిపల్లి ని ఇప్పుడు అభివృద్ధి పథం లోకి తీసుకువచ్చామని అన్నారు. చీకట్లో మగ్గుతున్న ఈ ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్ , వీధి దీపాల ను ఏర్పాటు చేసి కొత్త వెలుగులు తీసుకువచ్చామని అన్నారు. అభివృద్ధి పనులన్నీ అధికారుల పర్యవేక్షణలో నాణ్యతగా జరుగుతున్నాయని అన్నారు. అందంగా తీర్చిదిద్దుతున్న ఈ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలు కూడా సహకరించి చెత్త బయట వేయకుండా మున్సిపల్ వాహనానికి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి బొంతల రాజేష్ ముస్తాఫా కొలిపాక సుజాత, నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ శివానంద్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖాజా జమీల్ అహ్మద్ ఎ ఇ లు మీర్ చంద్ర మౌళి పలువురు నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## యువత చేతిలోనే దేశ భవిష్యత్తు

కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని యూత్ ఆఫ్ భారత్ ఫౌండేషన్, స్వామి వివేకానంద సేవ బృందం ఆధ్వర్యంలో స్థానిక వై ఆర్ ఎం డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ యువత చేతిలోనే దేశ భవిష్యత్తు యూత్ ఆఫ్ భారత్ ఫౌండేషన్, స్వామి వివేకానంద సేవ బృందం ఆధ్వర్యంలో స్థానిక వై ఆర్ ఎం డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలో ముందుండి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సదానందం గౌడ్, యాదగిరి, బాలరాజ్, ప్రభాకర్ స్వామి వివేకానంద సేవ బృందం సభ్యులు లక్ష్మీ నరసింహ, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు పాల్గొని మాట్లాడుతూ యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలో ముందుండి ఆదర్శంగా నిలవాలని కోరారు.

## బ్యాంకు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రిక అందజేత

సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**ఆమనగల్ పట్టణంలో ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ సహకారంతో నూతన పోచంపల్లి బ్యాంకు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా పోచంపల్లి కో– ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ తడక రమేష్, డైరెక్టర్ బాల్ నరసింహ, మధుకుమార్, హైదరాబాదులోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ తో కలిసి ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూబ్యాంక్ ఏర్పాటుకు సహకరించిన వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కోమిరె విష్ణు కు అన్ని విధాలుగా అండగా ఉంటా

ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (నాగర్ కర్నూల్)**నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఎండబెట్ల గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కోమిరె విష్ణు గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు ఈరోజు వారి ఇంటికి వెళ్లి విష్ణును పరామర్శించి 20 వేలు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బి ఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు విష్ణు కి అన్ని విధాలుగా సహకారం అందిస్తానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగం శశిధర్ రెడ్డి పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



**అగ్నిధార న్యూస్: మానకొండూర్ఆగష్టు/12**మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగ వంతం చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనుల పురోగతిపై నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ఎంపీడీవోలు,హౌసింగ్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఇందిరమ్మ ఇంటి పథకం అమలు, ఇళ్ల నిర్మాణాల ప్రగతి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇందిమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, ఇందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులంతా వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా చూడాలన్నారు. ఇప్పటి వరకు నిర్మాణాలు చేపట్టి వారి ఇళ్లను రద్దు చేసి ఇతరులకు ఇవ్వాలన్నారు. గృహనిర్మాణ సంస్థ అధికారులు, ఎంపీడీవోలు సమన్వయంతో ఇళ్ల నిర్మాణాల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ లబ్ధిదారులకు తగు సూచనలు చేయాలన్నారు.

## బాసర ట్రిబుల్ ఐటికి ఐపీఎస్ విద్యార్థిని ఎంపిక....


అభినందించిన పాఠశాల యాజమాన్యం




**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్, ఆగష్టు 12** మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన అల్లేపు సహస్ర బాసర ట్రిబుల్ ఐటికి ఎంపికయింది. సుల్తానాబాద్ మార్కండేయ కాలనీకి చెందిన విద్యార్థిని ట్రిబుల్ ఐటికి ఎంపిక కావడం పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ, పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

వనపర్తి జిల్లా కేంద్రంలో క్రికెట్, హాకీ, స్విమ్మింగ్ పూల్, క్రీడా పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** విద్యా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన వనపర్తి జిల్లా, త్వరలోనే క్రీడలకు పుట్టినిల్లుగా మారనుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాల ప్రకటించారు. మంగళవారం వారు జిల్లా కేంద్రంలో పలు క్రీడా వసతుల నిర్మాణానికి సంబంధించి స్థలాలను పరిశీలించారు. మెడికల్ కళాశాల పక్కన 8.5 ఎకరాల్లో క్రికెట్ మైదానం నిర్మాణం బాలుర జూనియర్ కళాశాల మైదానంలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుజేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల పక్కన హాకీ టర్ఫ్ మైదానం నిర్మాణం శ్రీనివాసపురం శివారులో 35 ఎకరాల్లో క్రీడా పాఠశాల ఏర్పాటు వీటికి సంబంధించిన పరిపాలన అనుమతులు త్వరలోనే జారీ అవుతాయని, పూర్తిస్థాయి ప్రణాళిక వివరాలను తక్షణమే సమర్పించాలంటూ అధికారులు ఆదేశాలు అందించారు. తరువాత మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డి వనపర్తిని క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తామని అన్నారు కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ మాజీ కౌన్సిలర్లు, మండల నాయకులు, క్రీడాశాఖ అధికారులు, ఆర్డీఓ, తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్ మున్సిపాల్టీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**ఆమనగల్ మండలం తో పాటు మున్సిపాల్టీ పరిధిలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ,వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి 32 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు, ఆమనగల్ మున్సిపాల్టీ తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ మల్లురవి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ, తలకొండపల్లి మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి,గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు మండల అధ్యక్షుడు జగన్,మాజీ మండల అధ్యక్షుడు మంగ్లీ రాములు, మార్కెట్ డైరెక్టర్ శ్రీశైలం మాజీ సర్పంచ్ శ్రీశైలం,మెకానిక్ బాబా, యువజన కాంగ్రెస్ నాయకులు కృష్ణ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి సిద్ధాంతకర్త నిబద్ధత కలిగిన నాయకుడు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలో సిపిఎం పార్టీ అఖిల భారత మాజీ కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి 73వ జయంతి సిపిఎం పార్టీ కార్యాలయం కల్వకుర్తిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు ఏపీ.మల్లయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు మాట్లాడుతూ అగ్రవర్ణంలో పుట్టి ఉన్నత చదువులు అభ్యసించి సమాజంలో ఉన్నటువంటి ఆర్థిక దోపిడి సామాజిక అణచివేత కుల వివక్షత లాంటి రుగ్మతల రూపుమాపటం కోసం మార్క్సిజం తప్ప వేరే మార్గం లేదని నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప సిద్ధాంతకర్త ఆచరణ వాది అని అన్నారు. ఆయన ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కార్యదర్శిగా రాజ్యసభ సభ్యుడిగా సిపిఎం జాతీయ కార్యదర్శిగా పనిచేస్తూ సమాజ శ్రేయస్సు కోసం దేశాభివృద్ధి కోసం బూర్జువా పాలక ప్రభుత్వాలను ఎప్పటికప్పుడు నిలదీస్తూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలకు రూపకల్పన చేశారని అన్నారు. గత సంవత్సరం అనారోగ్యంతో ఆయన మరణించినప్పటికీ ఆయన ఆశయాలను కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలుగా కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు సురేష్, జగన్ ,చంద్రయ్య, జంగయ్య ,మహేష్ ,శ్రీనివాసులు, మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితులలో ప్రాణాలు నిలబెట్టాలనే లక్ష్యం నాది

**కొరవడిన వసతుల కల్పన కోసం ఆరోగ్యశాఖమంత్రికి లేఖ వ్రాస్తా**
**క్రిటికల్ కేర్ సెంటర్ను పరిశీలించిన మాజీ మంత్రి సింగిరెడ్డి**



**అగ్ని ధారా న్యూస్ వనపర్తి జిల్లా** :జిల్లా కేంద్రములో క్రిటికల్ కేర్ సెంటర్ (అత్యవసర వైద్య సేవల విభాగం) నిర్మాణం ఆధునిక పరికరాలను మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సామాన్య పేద ప్రజలకు వైద్యం అందాలన్న సదుద్దేశ్యంతో ఆనాడు కె.సి.ఆర్ మండల స్థాయి,జిల్లా స్థాయి ఆసుపత్రులు అధునాతనమైన పరికరాలతో ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. అందులో భాగంగానే జిల్లా కేంద్రంలో నా హాయంలో 17కోట్లతో క్రిటికల్ కేర్ సెంటర్ (అత్యవసర వైద్య సేవల విభాగం)అధునాతన పరికరాలతో మంజూరు చేయించాము అని అన్నారు ఇట్టి నిర్మాణం,ఎక్విప్మెంట్లు గూర్చి ఏ.ఈ సాదిక్,కాంట్రాక్టర్ చంద్రమోహన్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు .దాదాపు సమకురీనాయని వారు తెలిపారు. ఈ క్రిటికల్ కేర్ సెంటర్ లో 50బెడ్సులో ఒకేసారి 50మందికి అత్యవసర వైద్య సేవలు అందుతాయి అని అదేవిధంగా 25 ఇంటెన్సివ్ కేర్ యూనిట్ బెడ్స్ తో వైద్యం అందిస్తారని గౌరవ నిరంజన్ రెడ్డి తెలిపారు.టి దయాగ్నిటిక్ హబ్ ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించాలని 2కోట్ల 40లక్షలతో సి.టి స్కాన్ ఏర్పాటు చేశామని ఇందులో 135 పరీక్షలు నిర్వహించడానికి టి దయాగ్నటిక్ హబ్ సెంటర్ మంజూరు చేసి సేవలు అందిస్తున్నామని అన్నారు.ఇందులో 30,40పరీక్షలు నిర్వహించడం లేదని తెలిసిందని ఇట్టి విషయములో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి మెరుగైన పరీక్షలు నిర్వహించాలని సూచించడం జరిగిందని అదేవిధంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కొరవడిన వసతుల,సేవల గూర్చి వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి లేఖ వ్రాస్తానని తెలిపారు..ప్రభుత్వ జనరల్ ఆసుపత్రినీ పరిశీలించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిజిల్లా కేంద్రములో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి(మాత శిశు సంరక్షణ కేంద్రం)ను వార్డుల వారిగా కలియ తిరుగుతూ రోగులను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు సావధానంగా విని వైద్యులకు పలు సూచనలు చేశారు.సిబ్బంది రోగులతో ఆప్యాయంగా,వినమరంగా మాట్లాడాలని పరుష పదజాలం వాడరాదని హెచ్చరించారు. గర్భిణులు,నవజాత శిశువులను ఆప్యాయంగా పలకరించి తల్లుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పి రమేష్ గౌడ్ నందిమల్ల. అశోక్ గంధం. పరంజ్యోతి విజయ్ కుమార్,ఉంగ్లం. తిరుమల్,నాగన్న యాదవ్,హేమంత్ ముదిరాజ్,చిట్యాల.రాము,సుగూర్.మురళి సాగర్,గులాం ఖాదర్ ఖాన్,జోహెబ్ హుస్సేన్ చిట్యాల.రాము నీలస్వామి స్టార్.రహీమ్ హారీఫ్ బాగ్యరాజ్ చంద్రశేఖర్ గౌర్ల.ప్రేమ్ కుమార్ సూర్యవంశం మునికుమార్ బాలరాజు అలీం లక్ష్మణ్ గౌడ్,శివ గౌడ్, కుమ్మరి. రామస్వామి శిరీవాటి. శంకర్ తోట.శ్రీను తదితరులు ఉన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్ట్ అక్రమం


**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే అరెస్టులు ఈ అరెస్టులను చూస్తే బీజేపీ ప్రభుత్వానికి భయం పట్టుకున్నట్లుగా అనిపిస్తోంది అని కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి అన్నారు.రాహుల్ గాంధీ వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పలేని ప్రశ్నలా సమాధానం దొరకకుండా చేసిన కుట్రలా ఓటు దొంగలకు బీజేపీ అవకాశం ఇస్తుంటే, ఈసీ దానికి మద్దతు ఇస్తోంది.ఎన్నికల సంఘం సమాధానం చెప్పకుండా ప్రశ్నలు వేస్తుంటే ప్రజాస్వామం ప్రమాదంలో పడినట్లే అని విజయ్ కుమార్ రెడ్డి అన్నారు.

## రైతు బీమా దరఖాస్తుకు నేడు ఒక్కరోజే అవకాశం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు**
**డోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రైతులకు ముఖ్యమైన రైతు బీమా దరఖాస్తుకు ఒక్కరోజే అవకాశం ఉంది.అని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా పట్టాదారు పాస్‌బుక్కులు పొందిన రైతులకు రైతు బీమా పథకం అమలు కోసం ఈ నెల 13 వరకు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది. 1966 ఆగస్టు 14 నుంచి 2007 ఆగస్టు 14 మధ్యలో జన్మించి, ఈ సంవత్సరం జూన్ 5వ తేదీ నాటికి పాస్ పుస్తకం పొందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. దరఖాస్తుతో పాటు పట్టాదారు పాస్‌బుక్, రైతు ఆధార్ కార్డు నామినీ ఆధార్ కార్డులను ఏఈవోకు అందజేయాలి. ఈ అవకాశాన్ని తలకొండపల్లి మండల రైతులు సద్విని చేసుకోవాలని డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

## దేశం,రాష్ట్రం కోసం పోరాడిన ఘన చరిత్ర ఏఐఎస్ఎఫ్ సొంతం: రమేశ్




**అగ్ని ధారా న్యూస్ వనపర్తి జిల్లా** : దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఘన చరిత్ర ఏఐఎస్ఎఫ్ సొంతమని ఏఐఎస్ఎఫ్ వనపర్తి జిల్లా ఇంచార్జ్ నరేష్ అన్నారు. వనపర్తి అంబేద్కర్ చౌక్ లో ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినం ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ అరుణ పతాకాన్ని రమేష్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఇంచార్జ్ రమేష్, మాజీ విద్యార్థినేత గోపాలకృష్ణ మాట్లాడారు. 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లక్నో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించింది అన్నారు. నేటికీ 90 వసంతాలు గడిచిందన్నారు. విద్యార్థుల హక్కుల కోసం దేశ స్వాతంత్రం కోసం ఏఐఎస్ఎఫ్ ఆనాడు పోరాడిందన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన చరిత్ర, 90 వసంతాల సుదీర్ఘ ప్రయాణం దేశంలో మరే విద్యార్థి సంఘానికి లేదన్నారు. ఏఐఎస్ఎఫ్ మొదటి మహాసభకు స్వాతంత్ర సమరయోధుడు మహమ్మదల్లి జిన్న అధ్యక్షతన జరిగిందన్నారు. ఐకే గుజ్రాల్, అటల్ బిహారీ వాజ్పేయ్ వంటి ప్రధాన మంత్రులు ఏఐఎస్ఎఫ్ లో రాజకీయ ఓనమాలు దిద్దిన వారేనని, దేశంలో ఎంతోమంది ముఖ్యమంత్రులు మంత్రులు అయ్యారన్నారు. దేశానికి అందించ స్వాతంత్రానంతరం ప్రభుత్వ విద్య పరిరక్షణ, విద్యార్థుల సంక్షేమం, విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, విద్యార్థుల దోపిడీకి వ్యతిరేకంగా నిరంతర పోరాటాలు కొనసాగిస్తూ వస్తుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఏఐఎస్ఎఫ్ ఉద్యమించి తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిందన్నారు.కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విద్యార్థులకు ఇవ్వవలసిన రూ. 8000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వలేదన్నారు, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వ పాఠశాలలు హాస్టళ్లను పెంచాలన్నారు. ఫీజులను నియంత్రించాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, తాలూకా కార్యదర్శి వంశీ,మాజీ విద్యార్థి నేతలు లక్ష్మీనారాయణ, మహేష్, చందు, విష్ణు, శివ యాదవ్, చరణ్, నరేష్, బన్నీ, సాయి చరణ్, అశోక్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల అశ్లీల వీడియోల కేసులో ఇద్దరు అరెస్ట్




**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఆగస్టు 12** మంచిర్యాల జిల్లా, మందమర్రి చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లలో షేర్ చేసిన కేసులో మందమర్రికి చెందిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు.ఇటువంటి చర్యలపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ నిఘా ఉంచి,కఠిన చర్యలు తీసుకుంటుందని, పోలీసులు హెచ్చరించారు.జాతీయ సంస్థ నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లోయిటెడ్ చిల్డ్రన్ (ఇన్ సి ఎం ఈ సి) అందించిన సమాచారం ఆధారంగా,తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ ఈ కేసును మందమర్రి పోలీసులకు అప్పగించింది.దీనిపై స్పందించిన మందమర్రి ఎస్సై రాజశేఖర్ సైబర్ చట్టం కింద రెండు కేసులు నమోదు చేశారు.అనంతరం మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.శశిధర్ రెడ్డి దర్యాప్తు చేసి, నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా మీడియాకు వివరాలు వెల్లడించిన ఇన్‌స్పెక్టర్ కె.శశిధర్ రెడ్డి, “నాలుగు గోడల మధ్య కూర్చుని తమ మొబైల్స్‌లో చిన్నారుల అశ్లీల వీడియోలు లేదా ఫోటోలు చూసినా, ఇతరులకు పంపినా ఎవరికీ తెలియదు అనే భ్రమలో చాలామంది ఉంటున్నారు.కానీ, వారికి తెలియకుండానే వారు నేరస్తులుగా మారుతున్నారు. తెలిసి చేసినా, తెలియక చేసినా చట్టం దృష్టిలో ఇటువంటి చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయి” అని స్పష్టం చేశారు.ఇంటర్‌నెట్‌లో చిన్నారుల అశ్లీలతను వెతకడం,షేర్ చేయడం,ఫార్వర్డ్ చేయడం లేదా ప్రచారం చేయడం అత్యంత తీవ్రమైన నేరాలు. ఇటువంటి చర్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరిపైనా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ సైబర్ పెట్రోలింగ్ ద్వారా నిఘా ఉంచి, చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు.సమాజంలో చిన్నారుల రక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అశ్లీల విషయాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం

**కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ నిజామోద్దీన్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఓట్ల చోరీ పై ఆధారాలతో సహా నిరూపించి దేశ వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిన ప్రతిపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సహా విపక్ష ఇండియా కూటమి పార్టీల ఎంపీలను పోలీసులు అరెస్ట్ చేయడం అక్రమం..అప్రజాస్వామికమని డీసీసీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామోద్దీన్ ఖండించారు. ఎన్నికల సంఘాన్ని కలిసి ఓట్ల చోరీపై వినతి పత్రం ఇస్తామని శాంతి యుతంగా వెళ్తున్న ఎంపీలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్యగా విమర్శించారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేసి ఓట్ల చోరీ పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా భారత్ జోడో , నఫ్రత్ చోడో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ ఓట్ల చోరీ పై పోరాటం చేస్తున్నారు. శాంతియుత ర్యాలీ ద్వారా ఈసీ కి వినతి పత్రం సమర్పించాలని భావించిన మా నాయకులను అరెస్ట్ చేయడం సరికాదు దీనికి బీజేపీ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదు అని నిజాముద్దీన్ వ్యాఖ్యానించారు.

## ప్లాస్టిక్ సంచులు వినియోగిస్తున్న దుకాణాలకు జరిమానా



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** నిషేధిత ప్లాస్టిక్ సంచులను వినియోగిస్తున్న దుకాణ దారులకు రామగుండం నగర పాలక సంస్థ జరిమానా విధించింది . మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ అధికారులు మేడిపల్లి సెంటర్ లో నిర్వహించిన తనిఖీలలో ఒక చికెన్ సెంటర్ తో పాటు ప్రక్కనే ఉన్న మరో బేకరీ లో నిషేధిత ప్లాస్టిక్ సంచులను వినియోగిస్తున్నట్టుగా గుర్తించి నిర్వాహకులకు చెరో వెయ్యి రూపాయలు జరిమానా విధించారు. నిషేధిత ప్లాస్టిక్ సంచులను వినియోగించడం పునరావృత్తమయితే ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలలో రామగుండం నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం జూనియర్ అసిస్టెంట్ శంకర్ స్వామి, వార్డు అధికారులు శ్యామ్ , అభినవ్ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ ,సానిటరీ జవాన్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి జిల్లా కలెక్టర్‌కు వినతి

**కమిషన్ బకాయిలు,వేతనం,నిత్యావసర వస్తువుల సరఫరాకు డిమాండ్**
**రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు రామ్**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ ని జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బచ్చు రాము ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. గత ఏప్రిల్ నుండి ఐదు నెలలుగా డీలర్ల కమిషన్ విడుదల కాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బచ్చు రాము పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికల హామీ మేరకు డీలర్లకు నెలకు కనీస గౌరవ వేతనం 5,000 క్వింటాలకు 300 కమిషన్ ఇవ్వాలని, ప్రతినెల వేతనం 30,000గా నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ షాపుల ద్వారా 9 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేయడం, డీలర్ అకాల మరణం సంభవించిన పక్షంలో రూ.30,000 దహన సంస్కార సహాయం, రూ.10 లక్షల బీమా అందించడం, సరుకుల దింపుడు హమాలీ ఛార్జీలను ప్రభుత్వం భరించడం, కోవిడ్ సమయంలో మరణించిన డీలర్ల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం, తూకం తక్కువగా ఉన్న బియ్యం బస్తాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే, హమాలీలు, లారీ డ్రైవర్లు బలవంతంగా చాయ, బత్తా పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల అధ్యక్షుడు సహదేవుడు కుమార్, వెంకటరెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# వారంలోగా దళితుల భూసమస్య పరిష్కరించాలి

## అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం



**అగ్నిధార న్యూస్: మానకొండూర్ ఆగష్టు/12** తిమ్మాపూర్ గన్నేరువరం మండలాల పరిధిలోని జూగుండ్ల-గోపాలపూర్ గ్రామాల్లో నెలకొన్న భూసమస్యను వారం రోజుల్లోగా పరిష్కరించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆ గ్రామాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మహేశ్వర్, జిల్లా సర్వే,భూరికార్డులశాఖ సహాయ సంచాలకునితో కలిసి సందర్శించి సమస్యాత్మకమైన 8 ఎకరాల స్థలాన్ని వారు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గోపాలపూర్ గ్రామంలో ఒక రైతుకు, దళితులకు మధ్య భూవివాదం చాలా ఏళ్లుగా కొనసాగుతున్నదని, 178 సర్వే నెంబర్ లో దళితులకు చెందిన 8 ఎకరాల భూమి రికార్డుల్లో తప్ప మోఖాపై లేదని, ఆ భూములు ఆక్రమణలకు గురైనదని దళితులు ఆందోళన చెందుతున్నారన్నారు. దళితుల భూమి విషయంలో ఇరు గ్రామాల్లో రగులుతున్న భూ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతోనే జిల్లా అధికార యంత్రాంగాన్ని ఇక్కడకు తీసుకు వచ్చినట్టు ఎమ్మెల్యే వివరించారు. ఆ 8 ఎకరాల కొలతలు,హద్దులు తేల్చాలని, ఇందుకోసం సత్వరమే భూ సర్వే చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. చాలా కాలంగా నలుగుతున్న భూసమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, గన్నేరువరం తహసీల్దార్ జె.నరేందర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్, బుధారపు శ్రీనివాస్, రెడ్డిగాని రాజు, ఉప్పులేటి రాజు, ఉప్పులేటి సతీష్, బాలయ్య, హసన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన కామ్రేడ్ కే. ఎల్ మహేంద్ర 18 వ వర్ధంతి వేడుకలు

## నివాళులు అర్పించిన ఏ ఐ టి యు సీ నాయకులు కార్యకర్తలు కార్మికులు.



**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ ఆగష్టు 12** సింగరేణి కార్మికుల కు పది శాతం లాభాల్లో వాటా హక్కు సాధించిన మహానేత, ప్రపంచ కార్మిక సంఘాల మాజీ అధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ కే.ఎల్.మహేంద్ర 18 వ వర్ధంతి సందర్భంగా సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని గనులు, డిపార్ట్మెంట్స్ ఓసిపి 5 లలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో మహేంద్ర చిత్ర పటాలకు నాయకులు , కార్యకర్తలు కార్మికులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం జిడికె 2ఎ ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కామ్రేడ్ కె.ఎల్. మహేంద్ర జీవితం భారత కార్మిక వర్గ ఆరాట పోరాటాల తో ముడి వేసుకొన్నదని, కార్మిక సంఘాల నిర్మాతగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఏఐటియుసి ప్రధాన కార్యదర్శిగా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు గా , వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు గా విస్తరించిన ఆయన జీవితం దశాబ్దాల భారత కార్మికోద్యమ సజీవ చరిత్ర అని ఆయన అన్నారు. కామ్రేడ్ కె.ఎల్.మహేంద్ర జీవితం ప్రజల కోసం పని చేసే వారందరి కి, ముఖ్యంగా కార్మిక రంగంలో పనిచేసే వారికి స్ఫూర్తినిస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదని సింగరేణిలో లాభాల వాటాని సాధించిన ఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా జిడికె 2ఏ ఇంక్లైన్ గనిలో వారికి నివాళు లర్పించి వారి సేవలను స్మరించుకోవడం జరిగిందని, ప్రపంచీకరణ, ప్రపంచ శాంతికోసం, దోపిడి, పీడనలేని సమాజం కోసం శ్రామిక వర్గ శ్రేయోరాజ్యం కోసం కలలు కనటమే కాదు, కలలను నిజం చేసుకోవటం కోసం తన జీవిత కాలమంతా అలుపెరగని పోరాటం చేసిన అంతర్జాతీయ శ్రామిక యోధుడు కామ్రేడ్ కె.ఎల్.మహేంద్ర అని ఆయన అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా ఆయన సేవలు చిరస్మరణీయమని ముఖ్యంగా సింగరేణిలో వేతన పెంపు పని గంటల పరిమితి, పెన్షన్, రిటైర్మెంట్ ప్రయోజనాలు, పని ప్రదేశాలలో భద్రతతో కూడిన సురక్షిత పని వాతావరణం, మహిళ కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించారని ఆయన అన్నారు. కార్మిక ప్రయోజనాలతో పాటు వారి కుటుంబ సభ్యుల శ్రేయస్సు కొరకు ఏరియా స్థాయి పాఠశాలలు, హాస్పటల్ ఏర్పాటుకు కృషి చేశారని ఆయన అన్నారు. ముఖ్యంగా నేడు సింగరేణి కార్మికులు ప్రతి సంవత్సరం సంస్థకు వచ్చిన లాభాల నుండి లాభాల్లో వాటా పొందుతున్నామంటే కే.ఎల్ మహేంద్ర ఆనాటి పోరాట ఫలితమేనని ఆయన పేర్కొన్నారు. నాడు కార్మికుల్లో అందించిన చైతన్యంతో 10% శాతం ఉన్న లాభాల్లో వాటా బోనస్ ను నేడు 33% శాతం కి తెచ్చుకోగలిగామని ఆయన అన్నారు.

### ఏఐటియుసి పై విమర్శలు చేయడం సరైంది కాదు.

అదేవిధంగా సింగరేణి లో ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన నాటి నుండి నేటి వరకు సింగరేణి లో కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందని, రెండు సార్లు డైరెక్టర్ ఫా స్థాయి స్ట్రక్చర్ సమావేశం, ఒకసారి సి అండ్ ఎండి స్థాయి సమావేశాలు జరిగాయని ఎన్నికల సమయంలో కార్మికుల కు ఇచ్చిన హామీలను అమలు కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. కొన్ని సంఘాలు ఏఐటియుసి పై అనవసరంగా విమర్శలు చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. గత ప్రభుత్వం లో రాజకీయ జోక్యం వల్ల నేటి ప్రభుత్వం కూడా కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయకుండా అదే విధంగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు.నేడు కార్మిక వర్గం అనుభవిస్తున్న ప్రతి హక్కు ఎఐటియుసి చేసిన పోరాట ఫలితమేనని ఆయన అన్నారు. సింగరేణి సొమ్మును ఇష్టానుసారంగా వాడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం పై దాదాపు ముప్పై ఐదు కోట్ల రూపాయల బకాయిలు సింగరేణి కి ఇప్పించేందుకు కృషి చేయని ఐఎన్టీయుసి నాయకులు ఏఐటియుసి పై విమర్శలు చేయడం కాదని ఆయన అన్నారు.

### ఏఐటియుసి లో చేరికలు

జిడికే 2ఎ లో పని చేస్తున్న కొంతమంది మైనింగ్ స్టాఫ్ తో పాటు యువ కార్మికుల కు ఏఐటియుసి లో చేరిన సందర్భంగా సీతారామయ్య ఎల్లా గౌడ్ లు కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. హెడ్ ఓవర్ మెన్ లు బండి ఐలయ్య, బుధారపు రాజేష్, మైనింగ్ సర్దార్ లు అఖిల్, నవీన్ లతో పాటు బదిలీ వర్కర్స్ మర్దొడి రాజేష్, అక్షయ్, గణేష్, మోదుగుల ప్రణీత్ లతో పాటు 35 మంది చేరిన వారిలో ఉన్నారు.

ఏఐటియుసి జిడికె 2ఏ ఇంక్లైన్ పిట్ సెక్రటరీ కారంపూరి వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు మాదన మహేష్, సంకె అశోక్, రంగు శ్రీను, ఎస్ వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, మిట్ట శంకర్ గండి ప్రసాద్ సయ్యద్ సోహేల్, ఎం.ఎ.గౌస్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, బలుసు రవి, బండి మల్లేష్, బుడిమె సమ్మయ్య, దాసరి శ్రీనివాస్, రెడ్డి వెంకట స్వామి, వేముల అశోక్, అజీం పాషా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై, బెల్టు,బ్యాడ్జి పంపిణీ

## బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని పంజగుల ప్రాథమికోనత ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు దారమోని గణేష్ మిత్రుడు ఆస్ట్రేలియా దేశంలో స్థిరపడిన ముకురాల గ్రామానికి చెందిన కొప్పుల జై వర్ధన్ రెడ్డి అనే ప్రవాస భారతీయుడు సహకారంతో పంజుగుల గ్రామంలో చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై,బెల్టు,బ్యాడ్జి ఉచితంగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ధారమోని గణేష్ మాట్లాడుతూ గ్రామాలలో విద్యార్థులకు తనకు తోచిన సహకారాన్ని గత కొద్ది సంవత్సరాలుగా చేస్తున్నానని ఇప్పటికీ దాతల సహాయంతో సుమారు 6 లక్షలకు పైగా ఖర్చుతో పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తన వంతుగా కృషి చేశానని ప్రభుత్వ పాఠశాలలు బలంగా ఉంటేనే విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత విద్యను అభ్యసించి పల్లెల నుండి గ్రామాల నుండి ఉన్నత శిఖరాలకు ఎదిగి మంచి ఉద్యోగాలు సాధిస్తారని ఆశాభావం తోనే పంజుగుల్ గ్రామంలో విద్యార్థులకు ఎప్పటికప్పుడు నూతన వరవడితో విద్య అందించే విధంగా సహకరిస్తుంటారని, ఈరోజు పాఠశాల విద్యార్థులకు టై బెల్టు బాడ్జిని అందించడం కొరకు సహకరించిన కొప్పుల జై వర్ధన్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు గ్రామ ప్రజల తరపున,విద్యార్థిని తల్లిదండ్రుల తరపున దారమోని గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి గుత్తి కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం రామేశ్వరయ్య ఆంజనేయులు, శివకుమార్, వైడూర్య, మురళి, గ్రామ యువకులు బాలరాజు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.




## సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ను ప్రారంభించిన అదనపు కలెక్టర్, ఎమ్మెల్యే



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ 15.00 లక్షల అంచనా వ్యయంతో ఇందిరా నగర్ చౌరస్తా నుండి గౌతమి నగర్ చౌరస్తా వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ను అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ తో కలిసి రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి ముస్తాఫా నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ శివానంద్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖాజా జమీల్ అహ్మద్ ఎ ఇ లు మీర్ చంద్ర మౌళి పలువురు నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**రామగుండం ఎస్సై సంధ్య**




**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** మాదక ద్రవ్యాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రామగుండం ఎస్సై సంధ్య అన్నారు. మంగళవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు వదల రా సోదర వ్యసనాలకు లోను కాకు అనే నినాదంతో సోదర బంధం రాఖీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎస్సై జి. సంధ్య హాజరైమాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ బి. స్వర్ణలత మాట్లాడుతూ నేటి యువత తమ వంతు బాధ్యతగా డ్రగ్స్ రహిత సమాజాన్ని కొరకు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళ ల హక్కులు, అంగన్వాడీ సేవలు, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, సఖి సేవలు, టోల్ ఫ్రీ నెంబర్స్, ఉన్నత విద్యా, లింగ వివక్షత, ఒక్సో చట్టం, బాల సదనం సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ . జి. మోహన్, అధ్యాపక బృందం, పోలీసు సిబ్బంది, డి-అడిక్షన్ ఇంచార్జ్ కిరణ్ , సిబ్బంది, ఐసిపిఎస్ శ్రీనివాస్, సతీష్ సిబ్బంది ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గువ్వల చేరికతో అంతర్ మదనంలో పోతుగంటి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఇటీవల బీ ఆర్ స్ పార్టీ క్యూబ్ రాజీనామా చేసి బీజేపీలో చేరారు.దీంతో బీజేపీలో ఉన్న మాజీ ఎంపీ పోతుగంటి రాములు, ఆయన కుమారుడు భరత్ రాజకీయ భవిష్యత్తుపై చర్చ జరుగుతోంది. గతంలో వీరిద్దరి మధ్య తీవ్ర విభేదాలుండేవి. ఇప్పుడు ఒకే పార్టీలో కలిసి ఉంటారా, లేక ఇతర పార్టీల వైపు చూస్తారా అని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ పరిణామం అచ్చంపేట రాజకీయాల్లో కొత్త మలుపునకు దారితీసింది అని ప్రజలు గుస గుసలు పెడుతున్నారు.

## ఖనిలో ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు.

**విద్యార్థులకు అండ ఏఐఎస్ఎఫ్ జెండా.**

**ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం.**

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని స్థానిక మార్కండేయ కాలనీలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ముఖ్యఅతిథిగా హాజరై శ్వేత-అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ... అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమని,స్వాతంత్రం రాకపూర్వమే 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్రాష్ట్రంలోని, లక్నో నగరంలోని బెనారస్ యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య పురుడోసుకున్నదాని,కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏదైనా ఉన్నదంటే అది ఒక్క ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమే అని, నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ పాఠశాలలలో కళాశాలలలో మౌలిక సదుపాయాల కల్పించాలని పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజురీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని మెస్,కాస్మోటిక్ చార్జీలను ధరలకు అనుగుణంగా పెంచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని గురుకుల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలని అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులకు విద్యార్థి లోకం ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులను విజయవంతం చేయాలని, విద్యార్థులకు అండ, ఏఐఎస్ఎఫ్ జెండా ఎల్లప్పుడూ ఉంటదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్జిల్లాఉపాధ్యక్షులు మొలుగూరి నితిలేష్, జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్, గొడిసెల ప్రణీత్, తడిగొప్పుల సాయి అనుప్, కట్ల అభినయ్ రౌతు విదిష తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే

సమస్యల వలయంలో స్పెషల్ ఆఫీసర్ పాలన .
ప్రజల ఇబ్బందులు పట్టించుకోని అధికారులు.
రహదారిపై సర్కస్ ఫీట్లు.
మరమ్మతులు చేపట్టాలని డిమాండ్.






కొత్తపల్లి గ్రామంలో గల ప్రధాన అంతర్గత రహదారి ప్రధాన చౌరస్తా అయినా ( మోరి వద్ద నుండి )ఎలబోతారం రాజయ్య ఇంటి వద్ద నుండి అండర్ గ్రౌండ్ రోడ్డులోకి వెళ్లే ప్రధాన రహదారి (సర్కార్ భావి వరకు ) 20 ఏళ్ల క్రితం వేసిన సిసి రోడ్డు సంవత్సర కాలం క్రితం ఇసుక మట్టి అధిక లోడు టిప్పర్ల వల్ల ధ్వంసమైన రోడ్డు నేటికీ మరమ్మత్తులకు నోసుకోలేదు. గ్రామంలోని ప్రజలు, వాహనదారులు, పాదచారులు, ఇప్పుడు ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నారు. పాలకవర్గం లేకపోవడం వల్ల పట్టించుకునే నాధులే కరువయ్యారు.స్పెషల్ ఆఫీసర్ పరిపాలనలో గ్రామం సమస్యల వలయంలోకి నెట్టబడింది. సాక్షాత్తు మండల పంచాయతీ అధికారే కొత్తపల్లి గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారి అయినప్పటికీ నిధుల లేకన.. నిర్లక్ష్య వైఖర తెలియదు కానీ నడిరోడ్డు పైన చిన్నపాటి వర్షానికే చెరువులను తలపిస్తున్న గుంతలతో రహదారి అంతా చిత్తడిగా మారుతుంది. నీటి నిలువలతో సర్కస్ ఫీట్లు చేయాల్సిన దుస్థితి నెలకొంది. ప్రజల సౌకర్యార్థం, రోడ్డుపైన ఇప్పటికైనా తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


సబ్బు మల్లయ్య బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు.

గ్రామ ప్రజలంతా నిత్యం నడిచే ప్రధాన అంతర్గత రహదారి మొత్తం గుంతల మయం కావడం వల్ల వాహన దారులకు, వృద్ధులకు, పిల్లలకు, ఇబ్బంది కలుగుతుంది. నీటితో నిండి ఉన్న గుంతల వల్ల రోడ్డు కనబడుతలేదు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి అన్నారు.

# ఏసీబీ చిక్కిన సర్వేయర్

పంచనామా రిపోర్ట్ కోసం 20వేలు లంచం డిమాండ్.
ప్రైవేట్ సర్వేయర్ రాజేందర్ రెడ్డి కి 10 వేలు ఫోన్ పే. చేసిన చెరుకు నాగర్జున రెడ్డి.
వెంటనే సర్వేయర్ సునీల్ కు ఫోన్ పే చేసిన రాజేందర్ రెడ్డి.


చెరుకు నాగర్జున రెడ్డి.

ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం తీసుకోవడం తప్పయినప్పటికీ, పేద, మధ్యతరగతి, ప్రజలను కొంతమంది అవినీతి అధికారులు జలగళ్ల పట్టిపీడిస్తున్నారు. పెద్దపల్లి మండలం కొత్తపల్లి శివారులో 10 గుంటల భూమిని సర్వే చేసి, పంచనామ పత్రం ఇవ్వమని అడిగితే 20వేల రూపాయలు సర్వేర్ సునీల్ డిమాండ్ చేశాడు. వేరే భూమి విషయమై 25 వేల రూపాయలు లంచం తీసుకున్నాడు. లంచం ఇవ్వడం తప్పని తెలిసినప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో అప్పుడు తప్పలేదు. మళ్లీ డబ్బులు డిమాండ్ చేయడంతో ఏం చేయాలో తెలియక ఏసీబీ అధికారులను ఆశ్రయించాను. పదివేల రూపాయల లంచం ప్రైవేట్ సర్వే రాజేందర్ రెడ్డి కి ఫోన్ పే చేశాను.



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి మంగళవారం** పెద్దపల్లి మండల సర్వేయర్ సునీల్, ప్రైవేట్ సర్వే రాజేందర్ రెడ్డి లను కరీంనగర్ ఏసీబీ అధికారులు పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయంలో మాటవేసి వల పన్ని పట్టుకున్నారు. పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చెరుకు నాగార్జున రెడ్డి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 660, లో 10 గుంటల భూమి సర్వే కోసం గతంలో దరఖాస్తు చేసుకున్నారు. సర్వేయర్ సునీల్ వద్దకు బాధితుడు చాలా సార్లు సర్వే కోసం రావాలని కోరాడు. సర్వే అనంతరం భూసర్వే పంచనామా రిపోర్ట్ కోసం సునీల్ 20వేలు డిమాండ్ చేశారు. అంతేకాక గతంలో కూడా వేరే భూమి సర్వే కోసం 25 వేలు సర్వేయర్ సునీల్ కు ఇచ్చినట్టు బాధితుడు తెలిపారు. అయినప్పటికీ పంచనామ పత్రం విషయంలో పదేపదే డబ్బులు డిమాండ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేయడంతో, విసుకు చెందిన నాగార్జున రెడ్డి కరీంనగర్ లోని ఏసీబీ అధికారులను గత నెల ఆశ్రయించారు.జులై 9 వ తేదీన నాగార్జున రెడ్డి ఫోన్ పే ద్వారా ప్రైవేట్ సర్వేన రాజేందర్ రెడ్డి కి పదివేల రూపాయలు చెల్లించారు.మరుసటి రోజు బాధితుడు సర్వేర్ తో సంభాషించిన విషయాలన్నీ ఆడియో వీడియో రికార్డు కావడం జరిగింది.మంగళవారం సునీల్, రాజేందర్ రెడ్డిలు ఇద్దరు తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న విషయం ధ్రువీకరించుకొని ఎసిబి అధికారులు చాకచక్యంగా ఇద్దరినీ వల పన్ని పట్టుకున్నారు. సర్వేయర్ సునీల్ కి, రాజేందర్ రెడ్డి ఫోన్ పే ద్వారా నగదు బదిలీ అయినట్లు ఆధారాలు ధ్రువీకరించుకొని, ఏసీబీ కరీంనగర్ డిఎస్పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. సర్వేయర్ సునీల్, ప్రవేట్ సర్వేయర్ రాజేందర్ రెడ్డిల పై కేసు నమోదు చేసి కస్టడీలోకి తీసుకొని విచారించి, తదుపరి కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎవరైనా లంచం అడిగితే ఫిర్యాదు చేయాలని డీఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు.

## ప్రయాణికుల సమస్యలపై డిపో మేనేజర్ కి వినతి

– బిజెపి మంథని పట్టణ నాయకులు




**అగ్నిధార న్యూస్ మంథని :** భారతీయ జనతా పార్టీ మంథని పట్టణ నాయకులు మంథని బస్టాండ్ ను సందర్శించి ప్రయాణికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గుర్తించి డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ముఖ్యంగా బస్టాండ్ లో ప్రయాణికులు ప్లాట్ఫారం పై నుంచి నేరుగా బస్సులోకి ఎక్కే విధంగా స్టాపర్స్ ని అనుసరించి బస్సులను ఆపే విధంగా చూడాలని ఇప్పుడు అనుసరిస్తున్న విధానం వల్ల ప్రయాణికులు ప్లాట్ఫారం దిగి బస్సు ఎక్కాల్సిన పరిస్థితి వస్తుందని దీనివల్ల ముసలి వాళ్లకు చిన్న పిల్లలతో ఉన్న ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని దీనిపట్ల వెంటనే డ్రైవర్ సోదరులకు తక్షణ ఆదేశం ఇవ్వాలని బస్టాండ్ మూత్రశాల డ్రైనేజీ నాలిలా వద్ద చెత్తాచెదారం నిండి దాని ద్వారా వచ్చే దుర్గంధంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ప్రయాణికుల కొరకు మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని బస్టాండ్ ఆవరణలో ఆవులు ఇతరత్ర జంతువులు తిరగకుండా చూడాలని వినోదం కొరకు టీవీ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.దీనిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది.భారతీయ జనతా పార్టీ మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కౌన్సిల్ మెంబర్ బీజేపీ సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు పాల్గొనడం జరిగింది.

## మండల స్థాయి టి ఎల్ ఎం మేళా ..



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** ఉన్నత పాఠశాల కమాన్పూర్ లో ప్రాథమికోన్నత మండల స్థాయి టి ఎల్ ఎం మేళా ప్రదర్శన జరిగింది.... ఈ మేళాలో కమాన్పూర్ మండ లంలో గల 14 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు... ఎంతో ఉత్సాహం గా పాల్గొన్నారు... విద్యార్థులకు సులభంగా, సులువుగా అర్థమయ్యే రీతిలో, పరిసర ప్రాంతాల లో లభించే వస్తువులతో... తెలుగు, ఆంగ్లము, గణితం ఈ విషయములలో వర్కింగ్ మోడల్ లో అభ్యసనాభివృద్ధిని ఎలా పెంపొందించవచ్చు అనే కాన్సెప్ట్ తో వివిధ రకాల పరికరాలను తయారుచేసి ప్రదర్శన చేశారు... ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి విజయ్ కుమార్ ప్రారంభించారు... ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ ఎం షేక్ పాల్గొన్నారు... విశిష్ట అతిథిగా జడ్జిగా వ్యవహరించేందుకు ఉన్నత పాఠశాల రొంపి కుంట ప్రధానోపాధ్యాయులు... నిర్మల జ్యోతి పాల్గొన్నారు..... ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శన గావించిన పది పాఠశాలలను ఎంపిక చేసి జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు పంపనున్నారు.... ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటు

సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

**హైదరాబాద్ :** ఖజానా జ్యువెలరీ బంగారం షాప్ దొంగతనం కేసులో నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. చోరీ ఘటనపై మాట్లాడిన సీపీ.. 10.35 గంటలకు బైక్ లపై వచ్చిన ఆరుగురు నిందితులు మాస్క్ లు ధరించి షాప్ లోకి చొరబడ్డారని, అందులో ముగ్గరి వద్ద గన్ లు ఉన్నట్లు తెలిపారు. 10.35 నిమిషాల నుండి 10.45 నిమిషాల వరకు నిందితులు షాప్ లోనే ఉన్నారని, షాప్ లోకి చొరబడిన నిందితులు ముందుగా సీసీ టీవీ కెమెరాపై కాల్పులు జరిపారని, అనంతరం లాకర్ తాళాలు ఇవ్వాలంటూ అసిస్టెంట్ మేనేజర్ సతీష్ కుమార్ పై కాల్పులు జరిపారని అతని కాలుకు గాయాలు అయినట్లు తెలిపారు. ఘటన స్థలంలో రెండు ఖాళీ క్యాట్రిడ్జ్ లు దొరికాయని అన్నారు. నిందితులు షాప్ లో కేవలం 10 నిమిషాలు మాత్రమే ఉన్నారని, స్పాట్ లో దొరికిన వెండి వస్తువులను దోచుకెళ్లారని, ఎంత మొత్తంలో చోరీ జరిగింది అనేది ఇంకా స్పష్టత లేదన్నారు సీపీ అవినాష్ మహంతి. నిందితులను పట్టుకునేందుకు 6 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, చుట్టుప్రక్కల జిల్లాల పోలీసులను, టోల్ గేట్ల వద్ద కూడా ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టామన్నారు. నిందితులు ఎవరు, ఎక్కడి నుండి వచ్చారు అనేదానిపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## వరంగల్ జిల్లా వ్యాప్తంగా వాన దంచికొట్టిన వాన

సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు కురిసిన భారీ
స్తంభించిపోయిన జనజీవనం.. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం
అత్యధికంగా సంగెం మండలంలో 178.4 మి.మీ. వర్షపాతం నమోదు

**వరంగల్ :** వరంగల్ జిల్లా వ్యాప్తంగా వాన దంచికొట్టింది. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి (ఊవజీలఎ ఖీజీతిని) జనజీవనం స్తంభించిపోయింది. ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. నగరంలోని చెరువులు, కుంటలు పొంగిపొర్లడంతో వరద నీరు ఇళ్లను ముంచెత్తింది. పలు మండలాల్లో వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. అత్యధికంగా సంగెం మండలంలో 178.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. అలాగే ఖిలావరంగల్‌లో 155.0 మి.మీ., వరంగల్‌లో 148.8 మి.మీ., వర్ధన్నపేటలో 125.4 మి.మీ., ఖానాపూర్‌లో 108.8 మి.మీ. అతి భారీ వర్షం కురిసింది. వర్షపాతం నమోదైంది. అలాగే గీసుగొండలో 90.4 మి.మీ, దుగ్గొండిలో 84.2 మి.మీ, నల్లబెల్లిలో 66.4 మి.మీ, నర్సంపేటలో 86.4 మి.మీ, చెన్నారావుపేటలో 85.4 మి.మీ, రాయపర్తిలో 90.8 మి.మీ, పర్వతగిరిలో 88.6 మి.మీ, నెక్కొండలో 82.4 మి.మీ భారీ వర్షం నమోదైనట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. జిల్లా మొత్తం సగటు వర్షపాతం 107.0 మి.మీగా నమోదైంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com